Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

శ్రీరామమూర్తి, గురుజాడ

తెనాలిరామకృష్ణకవి జీవితము, హాస్యకథలు

చెన్నపురి, 1921

Record no. 708

Śrīrāmamūrti, Gurujāḍa

Tenālirāmakṛṣṇakavi jīvitamu, Hāsyakathalu

Cennapuri, 1921

Record no. 708

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

శ్రీరామమూర్తి, గురుజాడ, 1851-1899.

తెనాలిరామకృష్ణకవి జీవితము, హాస్యకథలు / గురుజాడ శ్రీరామమూర్తిగారిచే విరచితము.- చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1921.

64 p. ;18 cm.

Record no. 708

Śrīrāmamūrti, Gurujāḍa, 1851-1899.

Tenālirāmakṛṣṇakavi jīvitamu, Hāsyakathalu / Gurujāḍa Śrīrāmamūrtigāricē viracitamu.- Cennapuri : Vāviḷla Rāmasvāmiśāstrulu aṃḍ Sans, 1921.

64 p. ;18 cm.

Record no. 708

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

LIFE & STORIES

OF

TENALI RAMAKRISHNA KAVI

BY

GURZADA. SREE RAMAMURTY.

V. Ramaswamy Sastrulu & Sons

292, ESPLANADE, MADRAS.

1921.

All Rights Reserved.

		ప్రతి 1-కి రు.	అ.
సూరతు కాంగ్రెస్సు ఉపన్యాసములు	...	0	2
శ్రీగైక్వారుగారి ఉపన్యాసములు	...	0	2
శాలివాహనచరిత్ర	...	0	3
నెపోలియన్ చరిత్రము	...	0	6
శ్రీబుద్ధచరిత్రము	....	0	4
సోదరినివేదితజీవితము	....	0	2
భోజకాళిదాసకథలు, 1-వ భాగము	....	0	12
నలుగురుమంత్రులకథలు	...	0	4
తాతాచార్యులకథలు	...	0	6
అయిదుగురుదొంగలకథ	....	0	6
ప్రష్యావినోదకథలు	...	0	12
దక్కనుపూర్వకథలు, శ్రీసీతారామశాస్త్రికృతము		1	8
మర్యాదరామన్నకథలు	...	0	2
రేచుక్కపగటిచుక్కకథలు	....	0	3
మైరావణచరిత్ర, చక్కనికూర్పు	...	0	2
ఈసబునీతికథలు, క్రొత్తకూర్పు, 1-వ భాగము	....	0	6
డిటో 2-వ భాగము	...	0	8
షేక్స్పియర్ నాటకకథలు, సులభశైలి	....	1	8
అరేబియన్ నైట్సుకథలు, చక్కనికూర్పు	...	1	4
లార్డ్ క్లైవు జీవితము	...	0	8
శ్రీగురుజాడ. శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు		3	0
తారాభాయి, చక్కనినవల, క్రొత్తకూర్పు	...	0	12
ఆనందమఠ, నవల, నూతనముద్రితము	....	0	12
ఐవన్హో, నవల, క్రొత్తకూర్పు	...	0	8
మదాలస ,,	...	0	10

శ్రీరస్తు.

తెనాలి రామకృష్ణకవి

జీవితము.

హాస్యకథలు.

శ్రీగురుజాడ. శ్రీరామమూర్తి గారిచే
విరచితము.

చెన్నపురి:
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.
1921.

All Rights Reserved.

Printed by
RAMASWAMY SASTRULU & SONS
at the "VAVILLA" PRESS,
MADRAS,—1921.

శ్రీరస్తు.

తెనాలి రామకృష్ణకవి జీవితము

హాస్యకథలు.

ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు, శుక్లయజుశ్శాఖలోనివాఁడు. ఇతఁడు తనవంశముంగూర్చి పాండురంగక్షేత్రమాహాత్మ్యములోఁ గొంత చెప్పియున్నాఁడు. అంతకు విశేషమగువృత్తాంతము లేమైనను "పాండురంగవిజయ" మనుగ్రంథములో నుండవచ్చును; కాని యాగ్రంథ మామూలానుగ్రముగఁ బ్రస్తుతము దొరకుట లేదు. నామిత్త్రులు కొందఱాగ్రంథములోని కొన్నియాశ్వాసములు చూచినట్లు చెప్పియున్నారు; కాని వారికే యది రామకృష్ణునికవిత్వమని చెప్పఁదగినట్లుగాఁ గనుపింపలే దని చెప్పినారు. రామకృష్ణునిచే రచియింపఁబడిన గ్రంథము పాండురంగమాహాత్మ్యమే కాని విజయము కా దని సంప్రదాయజ్ఞులైన పురాతనపండితులయభిప్రాయము. ఒకవేళ రామకృష్ణకవిప్రణీతమైన, మఱియొకగ్రంథ మున్నను నుండవచ్చును. దానిపేరు పాండురంగవిజయమును గావచ్చును; కాని యది లోకములో హాస్యరసప్రధానుఁడగు రామలింగకవిదికాళతెన్నాముఁ డగుమఱియొకకవిదై యుండవచ్చును. కాదేని

మఱియొకరిచే నది రచియింపఁబడి రామకృష్ణుని పేరిటఁ బ్రకటింపఁబడి యుండవచ్చును. అటు గానిచో నప్పకవీయాది గ్రంథములలోఁ బాండురంగక్షేత్ర మాహాత్మ్యములోని పద్యములే గ్రహింపఁబడి విజయములోనిపద్యము లేల కైకొనంబడవు? కావున విజయ మనుగ్రంథమును మాహాత్మ్యగ్రంథమువలెనే ప్రామాణికగ్రంథ మని కాని మాహాత్మ్యగ్రంథకర్త యగు రామకృష్ణకవిరచిత మని కాని యంగీకరింపఁజాలము. ప్రస్తుతము మనము వ్రాయుచున్న చారిత్రములో రామకృష్ణునికులగోత్రములు మాహాత్మ్యగ్రంథములోఁ జెప్పఁబడినవిధమున నే వివరించుచున్నారము:—

రామకృష్ణకవిగోత్రాదికము.

వీనిం గూర్చి మాహాత్మ్యములో నీ క్రిందివిధముగ నున్నయది.

"క. కౌండిన్యసగోత్రుఁడ వా, ఖండలగురునిభుఁడ వఖిలకావ్యస్ఫురణా
గుండలితకుండలివి భూ,మండలవినుతుఁడవు లక్ష్మమా వరతనయా."

అని యుండుటంబట్టి యితఁడు కౌండిన్యసగోత్రుఁ డనియు, నితనితల్లిపేరు లక్ష్మమ్మ యనియుం దెలినది. కృతిపతి యితని కవనముం గూర్చి కొంత శ్లాఘించినట్లుగా మఱికొన్నిపద్యము లున్నవి. అందీతని నివాసస్థలము మొదలగునవి వివరింపఁబడినవి. ఎట్లన్నను:—

"క. తను రామకృష్ణకవిఁ గవి,జనసహకారావళీవసంతోత్సవమూ
ర్తి నిధిఁ బిలిపించి యర్హా,సనమునఁ గూర్చుండఁబనిచి చతురతననియెన్."

సీ. తగ సంస్కృతముఁ దెనుంగుగఁ జేయఁ దెనుఁగు సం
స్కృతముగఁ జేయంగఁ జతురమతివి
పలు దెఱంగుల వాక్యనవసుధాధారల
ఘనుఁడ వాశువునందుఁ గరము మేటి

యఖిలభూమీపాలకాస్థానకమలాక
రోదయతరుణసూర్యోదయుఁడవు
శైవవైష్ణవపురాణావలిసారార్థ
ములు నీకుఁ గరతలామలకనిభము

గీ. ఆంధ్రభూమికుచాగ్రహారాభమైన, శ్రీతెనాల్యగ్రహారనికేతనగ్ర
శాఖకోకిలమవు నీవు సరసకవివి, రమ్యగుణకృష్ణరామయరామకృష్ణ."

పై పద్యమువలన రామలింగము కవిత్వవిశేషములు తెలిసినవాఁడే కాక, యతఁ డాంధ్రదేశములోని తెనాలి యను నగ్రహారము నేర్పఱచినవాఁ డనియును, యాజ్ఞవల్క్యశాఖ (శుక్లయజుశ్శాఖ) లోని బ్రాహ్మణుఁ డనియు, నతని తండ్రిపేరు రామయ్య యనియును తెలినది.

రామకృష్ణకవి కవిత్వవిశేషములు.

పై రెండుపద్యములలో నీతనికవిత్వవిశేషములుగూడఁ గొన్ని కాన్పించుచున్నవి. దానింబట్టి రామకృష్ణుఁడు సంస్కృతమును దెనిఁగించుటలోను, దెనుఁగును సంస్కృతము చేయుటలోను జతురుఁ డనియును, జతుర్విధకవితావిశారదుఁ డనియును, నాశుకవిత్వనిపుణుఁ డనియును శైవ వైష్ణవపురాణసారవేది యనియును దెలినది. మఱియొకపద్యమువలన నీతనితో సమాను లాంధ్రకవులలో లేరనియుఁ దెలుచున్నది. ఆపద్యము కృతిపతి రామకృష్ణునింగూర్చి చెప్పినట్లుగా నున్నది. అది యెట్లన్నను:—

మ. "ఉదయం బస్తనగంబు సేతువు హిమవ్యూహంబునన్ జుట్టిరా
విదితం బైనమహిన్ మహాంధ్రకవితావిద్యాబలప్రౌఢి నీ
కెదు రేరీ సరసార్థబోధఘటనాహేలాపరిష్కారశా
రద నిరూపమ రామకృష్ణకవిచంద్రా సాంద్రకీర్తీశ్వరా."

రామకృష్ణకవిమతము.

రామకృష్ణుఁడు గ్రంథాంతమునందు రచియించిన గద్యముంబట్టియు, నతఁడు గ్రంథారంభములోఁ గృతిపతింగూర్చి వ్రాసిన వర్ణనముంబట్టియు నతండు వైష్ణవమతప్రవిష్టుఁ డని స్పష్ట మగుచున్నది. రామలింగనామము రామకృష్ణుఁడుగా మాఱినను మాఱవచ్చును. వైష్ణవమతప్రవిష్టుఁ డగుటకు గద్యములోని పరమపదసనాథశబ్దమే చాలియుండును. ఆగద్య మెట్లన్నను:—

"ఇది శ్రీమత్పరమపరమపదనాథ నిరవధికకృపాపరిపాకపరిచిత సరసకవితాసనాథ రామకృష్ణకవినాథప్రణీతం బగు పాండురంగమాహాత్మ్యము."

అని యున్నది. కృతిపతి యగువిరూరివేదాద్రిమంత్రి నీక్రిందివిధంబున వర్ణించెను. అది యెట్లన్నను:—

సీ. తనకులాచారవర్తన వైష్ణవాచార, పర్యాయముల కోజబంతి గాఁగఁ
దనసూనృతము పురాతనసత్యవిధులయున్నతికిఁ బునఃప్రతిష్ఠితము గాఁగఁ
దనబుద్ధి నీతిశాస్త్రరహస్యములు తెల్లముగఁ దెల్పు వ్యాఖ్యానముద్ర గాఁగఁ
దనవ్రాయుగంటంపు మొనవాఁడి విశ్వంభరా, ప్రజలకుఁ బ్రాణరక్ష గాఁగఁ
గీ. వెలయుమంగయగురవభూవిభుని పెద్ద, సంగభూపాలమణి రాయసంప్రపత్తి
జయయుతుం డైనరామానుజయ్యసుతుఁడు, భద్రగిరిసీరి విరూరి వేదాద్రిశౌరి.

కృతిపతిప్రభుఁ డగుసంగభూపాలునిగూర్చి.

ఈరామకృష్ణకవి తనకృతిపతియాధిత్యమును దెల్పుటకుఁ గా నాతనిప్రభుం డగు పెద్దసంగభూపాలునివిశేషము లీక్రింద వివరించుచున్నాఁడు. కవికాలమును కృతిపతికాలమును నిర్ణయించుటకుఁగా నప్పటి రాజుల కాలవిజ్ఞాన మవసరమైనది కావున నాయంశముల నీక్రింద వివరించెదను. అవి యెవ్వి యనఁగా:—

'వెండియు నవ్వేదాద్రిమంత్రీశ్వరుండు రవికులతిలకుండును, నఖండితభాగ్యవర్ణపూర్ణలలాటఫలకుండును, పూర్వసింహాసనాధీశ్వరుండును, సతతసమారాధితనిర్మలసంగమేశ్వరుండును, రాయరాహుత్తుండును, లోకోత్తరగుణోత్తరుండును, రణరంగధీరుండును, అంబునిధిగంభీరుండును, భట్టారచాహాంకుండును, నకలంకుండును, నఱువత్తారుమండలీకరగండండును, నుద్దండభుజాదండుండు నై, పరనారీసహోదరుండును, నితరనరవరసమపార్జితకీర్తివధూవల్లభుండును, గోపికాగోవిందుం డయ్యును నీశ్వరలక్షణలక్షితుండును, నాష్ణాంబరదేవరదివ్యశ్రీపాదపద్మారాధకుం డయ్యును ప్రతిష్ఠాపితపరమవైష్ణవకుటుంబవిశేషుండును నయినఘనుని."

అనియును.

"గీ. గుఱుతు గలరాజుమంగయగురవరాజు
పుత్త్రు పెదసంగభూపాలుశత్రుజైత్రు
భానుసమతేజు విద్యానిధానభోజుఁ
గొలిచి వేదాద్రినిత్యలక్ష్మిఁ దనర్చు".

అను పైపద్యములోని చారిత్రాంశములు మాత్ర మీక్రింద వివరించెదను.

ఎట్లన్నను:—

సూర్యవంశము
|
మంగరాజు
|
గురవరాజు
|
పెద్దసంగమరాజు

ఇందులోని పెద్దసంగమరాజు పూర్వసింహాసనాధీశ్వరుఁ డని యుండుటంబట్టి తూర్పుదేశములోని సింహాసనముగలవాఁ

డని తేలును. "తూర్పు" అనఁగా: నేదేశమునకుఁ దూర్పని యూహింపవలసి యుండును. అప్పటికిఁ గృష్ణరాయ లుండు విజయనగర (ఆనెగొంది) సింహాసనమునకుఁ బశ్చిమరాజ్య సింహాసన మని ప్రసిద్ధి యుండుటంబట్టి యీపూర్వసింహాసన మానెగొందికిఁ దూర్పుగా నున్నయాంధ్రదేశసింహాసన మని తేలుచున్నది. సంగమేశ్వరపూజారతుఁ డని చెప్పుట సంగమేశ్వరక్షేత్రములోని యీశ్వరపూజాపరాయణుఁడని తేలును, ఈసంగమేశ్వరక్షేత్ర మెచ్చోటిది యని శంక పొడముచున్నది. అది గోదావరీమండలములోని రామచంద్రపురము తాలూకాలోని మాండవ్యపురాపరనామమున నొప్పు మండపేటకును, నచ్చటికే క్రోసుదూరములో నున్నయేడిదె యనుగ్రామమునకును మధ్యమునం దొకగ్రామ ముండెను. అది చిరకాలముక్రిందటనే చెడిపోయెను. అది ప్రస్తుతము మనము వ్రాయుచున్నప్రభునిది కాదు. రెండవసంగమేశ్వరము పూర్వముదయగిరిసీమలోఁ జేరినచింతకుంటతాలూకాలోని యాణిమలసముతులోని దైనట్లుగా నచ్చటికైఫియ్యతులో నీపై రాజువంశావళి చెప్పుటచేత నూహింపనై యున్నది (See Local Records: Vol. Vll Page 47) చింతకుంట తాలూకా కైఫియ్యతు - అందులో దేవాలయమునకు దక్షిణభాగమున నేటియొడ్డున సదాశివరాయని కాలములోని యొక శాసనమున్నది. అదెట్లన్నను:—

"శ్రీసదాశివదేవమహారాయలు విజయనగరమందు రత్నసింహాసనస్థుఁడై రాజ్యమేలుచుండఁగా సూర్యవంశస్థులైన శ్రీమన్మహామండలేశ్వర, సంగరాజనునాయన తత్పూర్వమందె యీసంగమేశ్వరస్థలమునకు దక్షిణభాగమందు పరుగుదూరమున గ్రామము గట్టుకొని పదియిండ్లరాచవారిని

గూర్చుకొని యాపల్లె వారిజాగీరుగా ననుభవించుచుండిరి. అందుచే నది "రాజుపాలెం" అని చెప్పఁబడును."

సంగరాజుకుమారులు:—

౧. బొమ్మరాజు.

౨. మంగరాజు.

3, గురవరాజు. (శైవుఁడు) ఇతనికిఁ గొడుకులు తొమ్మండ్రు గలిగిరి. వారిపేళ్లెవ్వి యనఁగా:—

౧. పెదసంగరాజు.	౬. పెదచిట్టిరాజు.
౨. చినసంగరాజు.	౭. చినచిట్టిరాజు.
3. తిమ్మరాజు.	౮. బొజ్జసంగరాజు.
౪. రుద్రరాజు.	౯. పాపసంగరాజు.
౫. బసవరాజు.	

పై గురవరాజు దేవునియుత్సవములకుఁ గడువక తన కుటుంబసహితముగ విద్యానగరమునకుం బోయి శ్రీరంగరాజు, రామరాజుల ద్వారముగ సదాశివరాయలను దర్శించి, యాయనవలన నాల్గుగ్రామములు స్వామినిమిత్తముఁ గైకొనియెను. ఇది జరిగిన కాలము శా. స. ౧౪౬౫ శోభకృత్తు సంవత్సరము (A. D. 1543.)

పై కథనుబట్టి పెదసంగరాజుకాలమును, అతనిమంత్రియుఁ గృతిపతియు నగువేదాద్రికాలమును, కవియగురామకృష్ణునికాలమును మన మించుమించుగా నూహింపవచ్చును. పై గురవరాజును నతనితొమ్మండ్రుకొడుకులును బైశాసనములో వక్కాణింపఁబడుటచేత నప్పటి కతఁడు మిక్కిలి ముసలివాఁడై యుండవచ్చును. గురవరాజునకుఁ జెప్పంబడని రాయరాహుత్తు మొదలగు బిరుదులు పెద్దసంగరాజునకుఁ గల్గుటంబట్టియుఁ బూర్వసింహాసనాధీశ్వరుం డని యుండుటంబట్టియుఁ

జూడఁగా నీపెద్దసంగరాజు నాఁడు విశేషవిభవంబు గల్గినట్లు గోచరంబయ్యెడిని. అట్టివిభవము కల్గుట క్రమముగా నానెగొంది ప్రభువుల యనుగ్రహంబుననైనను గావచ్చును. కాదేని సదాశివరాయలకాలములో నాదేశమునఁ గల్గినయరాజకావస్థలో సింహాసనమును సంపాదించియైనను నుండవచ్చును. ఇది శా. స. ౧౪౭౦ల సమీపకాలముగా నిశ్చయించుటకుఁ దగి యుండును.

ఈ వేదాద్రిమంత్రికాలమును నాతనిగురుం డగు నాళవందారు కందాళయప్పయాచార్యులకాలమును బట్టియు నిర్ణయింపఁదగి యుండును. అతనివర్ణనము రామకృష్ణునిచే నీక్రింది విధముగఁ జేయంబడియెను. ఎట్లన్నను:—

సీ. వేదమార్గప్రతిష్ఠాదైవతజ్యేష్ఠుఁ, డభ్యస్తషడ్దర్శనార్థరాశి
యతిరాజరచితభాష్యగ్రంథనిర్ణేత, యఖిలపురాణేతిహాసకర్త
బంధురదివ్యప్రబంధానుసంధాత, పంచసంస్కారప్రపంచచణుఁడు
వాధూలమునిచంద్ర వంశవర్ధనమూర్తి, సకలదేశాచార్యనికరగురువు
గీ. పట్టమేనుంగు శ్రీరంగపతికి నన్న, గారు గర్భాంబురాశి నీహారరశ్మి
పారసాహిత్యసర్వస్వశాస్త్రవేది, యాళవందారుకందాళయప్పగారు.

వైష్ణవగురువులలో ముఖ్యులగువారిచారిత్రములు ప్రపన్నామృతము మొదలగు గ్రంథములలోఁ గాలనిర్ణయముతోఁ గూర్చి చేర్పంబడి యున్నవి. అవి యన్నియును వేఱుస్థలములలోఁ జేర్పంబడును గావున నందలి విశేషములు గాని కాలనిర్ణయము గాని వ్రాయను.

ఈవఱకును మనము వ్రాసినరామకృష్ణునిచారిత్రము గ్రంథస్థమైనదియు సంశయింప నవసరము లేనిదియు నై యున్నది. ఇఁక ముందువ్రాయువృత్తాంత మంతయును లోకము వాడుకంబట్టి వ్రాయునదియై యున్నది. ఎట్లన్నను:—

రామకృష్ణునిజన్మాదికము.

తెనాలి రామకృష్ణుని (రామలింగము) వాసస్థలము కృష్ణామండలములోని గార్లపా డనునొక గ్రామము. దానిచే నీతని యింటిపేరు గార్లపాటి * వారనియుం జెప్పఁబడును. ఈతని చిన్ననాఁడె తండ్రి గతించెను. అనంతర మీతనిమాతు లుం డీతనిని దనగ్రామం బగుతెనాలికిం గొంపోయి యచ్చో నీతనికి నామకరణాదికర్మంబుల జరిపెను. ఆ గ్రామమున రామలింగేశ్వరుం డనునొక దేవుఁడు గలఁడు. ఈచిన్ననాఁటి కాతని నామమే యుంచినట్లు వాడికొనంబడెడి. ఇతనిచారిత్రము మిగుల వినసొంపగుచమత్కారములు గల్గి చదువువారల కెంతయు సంతసంబు పుట్టించును. ఈతఁడు హాస్యప్రవర్తనమున కెంతయుఁ బ్రసిద్ధుఁడు. ఆంధ్రభోజుం డనఁ బరఁగినకృష్ణరాయలయాస్థానమున నితఁడు హాస్యకాళిదాసు. అష్టదిగ్గజములలో నొక్కఁడు. తక్కుంగలదిగ్గజములు పెక్కురు వాక్చాతురీధురీణు లైనను రామలింగమున కెల్లప్పుడుఁ జిక్కిరిగాని ధిక్కరింపఁ జాలరైరి. ఇట్టియీతనిధిక్కారంబుల మన మిపుడు వ్రాయవలయు నైనను, ఈతనిబాల్యావస్థఁ గొంత తెలిపి పిమ్మట దానిని వ్రాయుదము. దీనిని దెల్పుకథలు పెక్కులు గలవు. అందు మిగుల విరుద్ధంబులు కానివాని నిపు డిట వక్కాణించుట యుక్తము. ఇతనికి మేనమామ యక్షరాభ్యాసము సేయించి యొకయుపాధ్యాయుని కొప్పించె. అపుడు రామకృష్ణుండు బాల్యచాపలంబున బడి కరుగక కడుదుడుకుఁదనము సేయుచు నెడనెడ నుపాధ్యాయునిం గని తడబడఁ బాఱుచుఁ బట్టువడినతఱి నాతనినుండి పెడచెవి నిడి పుట్టలఁ బూరుల

* ఈశ్వరప్రగ్గడా రని మఱికొంద ఱందురు.

డాఁగుచు, సాయంసమయమున నిలు సేరి యచ్చో నారాత్రి వసియించి వేకువఁ బరాకు లేక పలాయనము సేయుచుండెను. ఇట్టిస్వేచ్ఛావిహారంబునఁ దోడిబాలురతోడ నాడుచుండు సమయంబున నొకనాఁడు సిద్ధుం డొక్కరుండు తన్మార్గంబున నేతెంచుచు వచ్చి రామకృష్ణునిఁ జూచి వాని తేజోవిశేషంబులకు సంతసిల్లి డగ్గఱి వర్ణం బేమి యనియడిగి బ్రాహ్మణుం డౌటఁ దెలిసికొని సంతసించి యిట్లనియె.

సిద్ధుం డుపదేశించుట.

ఓబాలకా! యిదె నీ కొకమంత్ర ముపదేశ మిచ్చెదఁ గైకొమ్ము. దానిఁ గొని నీవు కాళిం ధ్యానించినచో నీకాయంబ వాసరంబులోపల సాక్షాత్కరించి నీకోర్కులనెల్ల సాఫల్యము నందించు. నాకు నిర్యాణకాలము సమీపించినది. నాతో నీమంత్ర మంతమునందును తనచే నభ్యస్తం బగువిద్య నొరుల కెఱింగింపక తనతో నంతంబు నొందింప బ్రహ్మరక్షస్సగు నని శాస్త్రము గలదు. కావున నీవు దీని విఫలంబు గాకుండ నుపాసించు మనుమని తన్మంత్రము ససాకల్యముగ నుపదేశ మిచ్చెను.

కాళికాదేవి ప్రత్యక్ష మగుట.

అనంతరము రామకృష్ణుం డామంత్రప్రభావం బెంత మాత్రమో చూత మని యానాఁటి రేయిఁ గాళీదేవళంబులోనికిం జని యెంతయు నియమమున నాపె నుపాసించిన నాదేవి భక్తపరాధీన గావున నాతనికి సాక్షాత్కరించినది. అట్లావిర్భవించినభవానిం గని రామకృష్ణుండు కింకరుండ నని యంజలి యొనర్చి వినమ్రుఁడై యుండగా నాదేవి కరుణించి తనవామదక్షిణకరంబుల మెఱయుచున్న స్వర్ణరజతపాత్రంబులం జూపి "యిందొకదానిలోఁ బెరుఁగు, నింకొకదానిలో

బాలు నున్నయవి. వానిం గ్రోలినవారలకుఁ గ్రమంబున విద్యయు, నైశ్వర్యంబును జేకుఱును. అని తనహస్తంబుల నిడుకొని యున్న చషకయుగంబుఁ జూపి నీ కిం దెద్ది వాంఛితంబో వేఁడు మనుఁడు, రామకృష్ణుం "డమ్మా! నాకు వీనియందలి విశేషంబు లేర్పరింప రాకున్నవి. చూచికొన నిచ్చెద వేని కలతెఱం గెఱిఁగింతును" అని యారెంటిం గైకొని యొక్కపరి వానిలోని దధిక్షీరంబులఁ దనగొంతునం బోసికొని మ్రింగి "అమ్మా! రెండును రుచ్యంబులే కావున నారెంటింగూడ నుంచితిని గినియకుమీ" యని నవ్వెను. దానికిం గనలి శర్వాణి "యోరీ! నాయాజ్ఞోల్లంఘనంబుఁ జేసితివి. కావున నీవు విద్వాంసుండ వయ్యును వికటకవి వగుదువు పో"మ్మని శాపంబిచ్చెను. అపుడు రామకృష్ణుఁడు "తల్లీ! నాయజ్ఞానంబు సైఁపుము. తనయుని తప్పులు తల్లి మన్నింపకున్న నిఁక వానికి శరణ మెవరు గలరు? తల్లి విషమిడినను, తండ్రి ధనికుల కమ్మఁ జూపినను బిల్లలకు దిక్కెక్కడిది?" అని దీనాలాపంబులఁ బ్రార్థించిన నెట్టకేల కాయమ్మ కరుణించి "వికటకవి వయ్యు రాజసన్మానము గాంచెదవు. రాజసభాభూషణంబ వయ్యెద" వని వర మిచ్చి యంతర్హిత యయ్యెను.

తాతాచార్యుఁ జూచుట.

అపుడు రామకృష్ణుఁడు నిజనివాసంబున కేతెంచి నివుఱు గప్పిననిప్పువలెఁ దనసామర్థ్యము గుప్తము సేసికొని కొన్నిదినము లుండెను. అనంతర మొకనాఁ డిట్లు చింతించెను. "నాకుఁ గాళికాదేవి రాజసన్మానము గల్గు నని వర మిచ్చినది. దాని కేమి? ముందుగఁ దత్సాన్నిధ్యమునఁ బ్రవేశము గల్గు టెట్లు? ఇంతియ కాక నేను విద్వాంసుడ నని యొరు లెఱుంగనిసమయమున నానామము వ్యాపక మౌట కేది యుపా

యేము? 'అందని మ్రానిపండ్లకు నఱ్ఱు చాఁప నేల?' యని
యూఱకున్నచో భుక్తిముక్తు లలవడు టెట్లు? ఎట్లైనను రాజా
నుగ్రహము సంపాదించుట ముఖ్యము" అని రాజగురుఁ డగు
తిరుమలతాతాచార్యుల (లక్షగోదానముల తాతాచార్యులను)
జూడఁ జని తనయభీష్ట మెఱింగించెను. అతఁడు సమయ మగు
నపుడు కార్యము చేసెద నని తెల్పెను. నాఁట నుండియు
రామకృష్ణుం డహరహమును తాతాచార్యులఁ జూచుచు వేఁచి
యుండెను. ఇట్లు చిరకాలమయ్యెను. అంత నొక్కనాఁడు
రామలింగము తనలోఁ దా నిట్లు చింతించెను. "అద్దిరే తాతా
చార్యుం డెంత మోసగాఁడు.

తాతాచార్యుని మోసపుచ్చుట.

తత్కాలోపయోగము లైనకొన్నిమాటలాడి తుదిఁ
దన్నుం గాదన్న ట్లూరకున్నవాఁడు. సమయము వచ్చిననే
కాని యెవరిస్వభావమును దెలియఁబోదు. ఇట్టి మోసగాని
యెడ నయం బనునంబును గూడనిపని; కావున మదీయమా
యోపాయములు చూపి వీని మానముం దొలఁగించి నాకో
పముఁ గొంత పాపికొనెదను." అని యిట్లు నిశ్చయించుకొని
యిలువెడలి యాచార్యుం డొక విజనప్రదేశమునఁ గాలో
చితకృత్యములు నిర్వర్తింపఁ గని యాతని బహుభంగుల
వేసరింపఁ దొడంగెను. దానికి వెఱచి యాచార్యుఁడు సామ
మునఁ గార్యము చక్కఁజేయ నిశ్చయించి "ఓయీ! నీపుణ్య
ము గాని నన్నిఁకఁ జిక్కులం బెట్టక నీయిష్టానుసార మయిన
కార్యము నాచేఁ గొను" మనియె. అనుడు రామకృష్ణుఁడు
"తాతా! నన్ను నీమూఁపున నిడికొని మాయింట నిలిపి ర"
మ్మని యాజ్ఞ యొసంగెను. అపు డాచార్యుఁడు విన్నఁబోయి

దైవమా యేమి సేయుదు నని యిట్లు చింతించెను. "వృద్ధుఁ
డగు నేను వీని నెట్లు భరింతును? అటుగాకున్న వీఁ డింకను
నన్ను బన్నముపాలు సేయ నున్నాఁడు. పోనిమ్ము. వాని
యిష్టమే చెల్లింత" మనుచు, "నింకను గనువెల్గున్నయది. చీకటి
గ్రమ్మనోరులు గానరారు." అని చింతించి "అయ్యయో! చీఁకటి
రాఁగని నన్నితఁ డింకను నెన్నిపాట్లు పెట్టునో! 'శుభస్య
శీఘ్ర' మ్మని యున్నది. కావున వేగిరింత" మని యాతనిఁ దన
మూఁపుపై నెక్కించుకొని యొకకొంతదవ్వు సాఁగి నడిచెను.
అంత నినుం డినగురుల కగునవమానమున కేమియుఁ జేయఁ
జాలక ఖిన్నుఁడై దుఃఖాబ్ధిలో మునిఁగె ననఁ బశ్చిమసముద్ర
ములోఁ గ్రుంకెను. అపుడు రామకృష్ణవాహకద్విజేంద్రుఁడు
పదయుగళము పదిలము సేసికొని పక్షద్వయము భద్రపఱిచి
పురోపకంఠజలాశయతీరం బధిరోహించెను. అపు డచ్చోట
నుండుజన మీవిచిత్రమైనవాహనముఁ జూచి నిర్వృతియ కానో
పునని సమీపించి సందర్శింపఁగాఁ బరస్పరాహ్వానములు చెలఁగఁ
గుమిగూడి రాఁదొడంగిరి. అపుడు రాజు సఖులు గొలువఁ
బ్రాగ్ద్విశాసౌధంబునఁ బొడసూపి వికసితకువలయనయనుండై
తారకలు సెదరనీయక చూచుచుండెను.

రాజు కింకరులం బంపుట.

ఆచార్యుఁడును దన కగు నవమానము తలవంపులు తేఁగా
నితరులకు ముఖము సూపలేక తలవంచి తనయంగమచ్చము మా
టువడ నడువఁ దొడఁగెను. ఇట్లుండ రా జాతనిదూరమునుండి
పొడగాంచి గురుం డని నిశ్చయించి నిజభటులఁ గొందఱం బిలిచి
యాయిరువురంజూపి వారిలో పైవానిని గ్రిందికి దిగఁ ద్రోసి
మర్దించి మా సమ్ముఖమ్మునకుఁ దెం డని యాజ్ఞ యొసంగెను.

కింకరు లాచార్యుని దండించుట.

అవు డాకింకరులు భయంకరాకారంబున శంకాతంకములు లేక జమునికింకరులవడువున బయలువెడలిరి. ఇట రామకృష్ణుఁడు పైనుండి చూచి యావృత్తాంత మంతయు నిమిషమాత్రమున గ్రహించి జాగరూకత కది సమయ మని యెంచి పుడమిపైఁ బడ వడి నుఱికి యాచార్యులపాదములు పట్టుకొని యిట్లనియె. "స్వామీ! నాయపరాధమును సైఁపుఁడు. స్వాముల ప్రభావం బీవఱకుఁ దెల్లముగాకుండుటంజేసి యిట్టియెగ్గు గావించితిని. ఎఱిఁగియెఱిఁగి యనర్థావహ మగుతావున నెట్టి యౌన్నత్యము గల్గినను నుండుట మాబోంట్లకుఁ దగనిపని. నా ప్రవర్తనము నాకే భయదాయియై యున్నది. ఇట్టిసమయమున దేవరపాదములు దక్క నాకభయదాయక మింకొక్కటి గలదే? కావున నీవ నీపాదములు నాయొడల నుంచి నన్ను రక్షింపు"మని యాతనిఁ దనభుజంబుపై నెక్కించుకొని నడువఁ దొడఁగెను. రాజగురుఁడును మెల్లఁగఁ గూర్చుండి రామలింగని ప్రతిపత్తికి నచ్చెరు వంది "బుధజనాపరాధమునఁ గల్గుదోసము వీని కిపుడు పొసంగం దోఁప నోపు. మత్ప్రభావము వీని కిప్పటికిఁ దోఁచినట్లు గాన్పించుచున్నది" అనుచు స్వస్వరూపానుభవము సేయుచు నానందాబ్ధిమగ్నుఁడై మార్గాయానమవనయించుకొనుచు బ్రహ్మరథమున నిజమనోరథములు సిద్ధించునట్లుండెను. అంతలో భూపతిభటు లేవునఁ జనుదెంచి కోపము దీపింప వీఁపునం జఱచి గొబ్బున నేలకు దిగఁదోసి మొగము చూడక గాలశానుకారిపాశజాలముల నాభీలముగ గురుబలిని బంధించి కొట్టుఁడు, మట్టుఁ డనుచుఁ జెట్టలు వేలుచు రాజమందిరము ప్రవేశించి యాతని రాజేంద్రునకుఁ జూపిరి.

రాయఁడు పరితాపము నందుట.

అపుడు రాయఁడు గురునిజూచి తావడి కొంతవడికిఁ దెలిసి "ఆహా! గురుద్రోహి నైతి నీక నాకుఁదారక మేది?" అని కన్నీరు నించుచు "దేశికేంద్రా! నాయపరాధము సైఁపుఁ" డని పాదములమీఁదఁ బడియుండెను. అట్టివానిం గాంచి గుర్వవసానవాక్యముల నిట్లనియె. "లెమ్మా రాజశేఖరా!" యని యాతని గ్రుచ్చి యెత్తి "ఓభూపతిపుంగవా! నా కగు నవమానమునకు వగవకుము. ప్రారబ్ధ మనుభవింపక తప్పించికొన నేరితరంబు? విధి యలంఘనీయము" అనునాచార్యుం జూచి వృత్తాంత మంతయుఁ దెలిసికొని లయకాలభైరవునిమాడ్కి భీషణాకారుఁడై "దీనికిఁ గుదు రగునీద్రోహిని జమునిమందిరమున కనిచెదఁగాక" యని నిజకింకరులం జూచి "వీనిం దోడ్కొని చని మీఘోరతరకరవాలములచే శిరస్సు తెగ నఱికి రం" డని యాజ్ఞ నొసంగెను.

రామలింగని శిరస్సు నఱుకు మనుట.

రాజకింకరులు నాతనిం గొని యొక వనికిం జని వధియింప నుండుచో రామకృష్ణుఁడు వారికి ధన మొసంగి సమాధానము చేసికొని యొక మేఁకం జంపి తద్రక్తసిక్తమయినమీ హేలి, భీతి తొలంగి రాజునకుం జూపుం డని వారిం బంచి తా నింటికిం జని స్వగృహోపరి చంద్రశాలాంతరస్థాయియై ప్రచ్ఛన్నవేషముతో నుండి తనతల్లిం బిలిచి యిట్లనియె. "అమ్మా! నీకోడలిం దోడ్కొని చని యేడ్చుచు రాజసభాభవనంబునకుం జని యచ్చోటున భూపతిపాదభూపతితులై యుండ నాతఁడు కారణ మడుగును. అపుడు భర్తకిఁ గర్మకుఁ గొంతధన మడుగుము. దానిచే మనకుఁ గొంతధనము రాఁగలదు." అని వారిం బనిచిన,

వారును రోదనము సేయుచు రాజుం గాంచిరి. అప్పు డతఁడు కరుణాతరంగితాంతరంగుఁడై తత్కాలక్రియలకుఁ గొంతరొక్క మిచ్చి మాసవేతనమును నియమించెను. ఈవృత్తాంత మంతయుఁ దెలిసికొని రామకృష్ణుఁడు నిజమాయోపాయములకు నలరి గ్రాసవాసోదైన్యములేక సుఖముగ నుండెను.

రామకృష్ణుఁడు పిశాచవేషమును ధరించుట.

ఇట్లుండ నొకయాఱుమాసములు గడచినవి. ప్రచ్ఛన్నుఁడై మిద్దెయింటనుండి రామకృష్ణుఁడు రక్కసికరాట మొకటి లక్కతోఁ జేయింపఁ దనవారల కాజ్ఞయొసంగెను. తానును స్వర్గవిశేషదర్పణ మనునొక గ్రంథము రచియించుచుండెను. తూర్ణము యీరెండును సంపూర్ణముగాఁగని చీలమండల నంటు నొక నీలకంచుకము కుట్టించెను. ఇట్టి వస్తుసమితింబూని యొకనాఁటి రేయి మధూచ్ఛిష్టపువత్తియు గుగ్గిలపువత్తియుఁ బదిలంబు నేసికొని యొకగుడ్డపేలిక నగ్గిదగిల్చి యొడిసిండఁ జిఱుతటాలుంచుకొని నిజగృహము వెడలి తత్సమీపమున నున్న బహుపాద్విటపి విటపాగ్రము నెక్కి యొరులకుఁ గానరాకుండ నడఁగిమడఁగి యాకులచాటు పిందెకైవడి నుండెను. ఆవాసరము హరినాసరమగుడు నుపవాసమునఁ గృష్ణరాయఁ డచ్చోఁ బండితజనపరివేష్టితుఁడై వచ్చి నిలిచెను. అప్పు డాచార్యుఁడు భాగవతము చదువ నారంభించి హరికథాసుధారసమున సభ్యులమనస్సును దనియింపు చుండెను. అట్టిసమయమునఁ బైనున్న రామకృష్ణుఁడు కంచుకము దొడిగి కరాటము శిరోవేష్టనముగ నమర్చి చేతనున్నయగ్నినిఁ బ్రజ్వరిలంజేసి వత్తి ముట్టించి క్రిందికిఁ జినుకించి యాడల సమీపమునఁగూర్చుండి పండితులపై తాల వాన గురిపించెను. వార లదియెద్ది యని తలఎత్తి మిన్నుంజూడ

రామకృష్ణుఁడు తనచేత నున్నదీపము గుగ్గిలముచేఁ బ్రజ్వరిలంజేసి కరాటమున నున్న కరాళవక్త్రమును భీషణదంష్ట్రికలను మిడిగ్రుడ్లనుజూపి తానూర్ధ్వప్రగాముఁడయ్యె. అపుడు సభ్యులం దఱును భయకంపితాంగులగుచు లేచి దయ్యము దయ్యమని యొక్కపెట్టున బొబ్బలిడుచు నలుగెలంకులఁ బరువులిడిరి. అపుడు రామకృష్ణుఁడు దీపము నూపక మురల శిలావృష్టింగురిపించెను. అపుడు సభ్యులాదెబ్బలకు నబ్బబ్బా యని "యిఁక నేటిపురాణము? లేచి రండు రం" డనిరి. వారును బురాణము చాలించి దూరమున నిలువంబడి యిట్లు చింతించిరి. "ఆహా! యిది యెద్దియో ప్రళయమునకు సంభవించినమహాభూతమురీతి నున్నది. ఇఁక నేమియుపాయము? నిక్కముగా నిది యొక్కబొమ్మరక్కసి యగును. ఈవలఱకు మనరాజేంద్రుఁడు నీగురువులవారు నొక బ్రాహ్మణుని నిష్కారణముగాఁ జంపించియున్నారు. అది యూరక పోవునే? అధికార మున్నది గనుక జంపించవచ్చును; గాని తత్ఫల మనుభవింపక తప్పించుకొన నలవిగాదు గదా! బ్రహ్మరక్షస్సు కులాంతమునఁ గాని చలము విడువ దని పెద్ద లనెదరు. ఏమి కాఁదలంచి యున్నదో! ముందు భగవంతునకుఁ దెలియును." అని యిట్లు సభ్యులు చింతించుచుండఁగా రాజు మాంత్రికులం బిలిచి దానికిఁ బ్రతీకార మొనరింపుఁడనుడు వారును జంకి రాజసన్నిధానమున నుండుటం జేసి కొంత భీతి వదలి భూతి చేతం గొని ఆగచ్ఛ ఆగచ్ఛ యని కేకలు వేయుచు భూతిం జల్లుచుఁ గొంతతంత్రము గావించి తుదిఁ జేయునది లేక రాజుతోఁ "బ్రత్యూషమున సుస్నాతులమై యీభూతమునకు వలయుమారణోపాయములఁ జూతుము. ఇపుడు పనివిని యెడ" మని నిజావాసములకుఁ జనిరి. రాజును సభ్యులఁ గూడి

చనియె. రామకృష్ణుఁడును గుప్తవేషుండై వృక్షము డిగి యిలు సేరెను.

రామకృష్ణుఁడు రాజదర్శనము సేయుట.

మఱునాఁడు కృష్ణరాయఁడు కాల్యకృత్యములు నిర్వర్తించికొని పేరోలగం బుండి ద్విజోత్తముల రావించి గ్రహమారణోపాయం బన్వేషింపుచుండెను. ఇట రామకృష్ణుఁడు వేకువ లేచి సుస్నాతుఁడై కేశముల వ్రేలుముడి గీలించి తిరుమణి దీర్చి శ్రీచూర్ణముఁ సాఁది పీతాంబరధరుఁడై తులసిమాలలు మెడ నిడి యుత్తరీయముఁ వలెవాటుగ సమర్చి యుదకంపుఁ బాలియు నక్షమాలయు నొకచేత నుంచుకొని రెండవహస్తమున "స్వర్గవిశేషదర్పణ,,మను నాగబెత్తమును బట్టి పాదుకలం దొడిగి రాజమార్గమున నిర్గమించెను. అవుడు జనులందఱును నీతనిఁ జూచి సాక్షాద్విష్ణుం డగు నని యెంచి నమస్కరించి దాసానుదాసులై తోడ నడువ నారంభించిరి. ఇట్లు బహుజనపరివేష్టితుఁడై రామకృష్ణుఁడు రాజమందిరద్వారము సేరి దౌవారికుం బిలిచి "స్వాములు వచ్చియున్నా" రని రాజునకుం దెల్పు మని చెప్పిపుచ్చె. వాఁడు నట్లె యొనరించిన నానరపతి గురున కవ్వార్తఁ దెలిపి యాతనిం దోడ్కొని యామూర్తివరుకడ కరుదెంచి యీతఁడు సాకారుఁడై యున్న రామకృష్ణునిగ నెఱింగి వెఱఁగంది మదిం గుంది మూర్ఛనొంద నవుడారాజేంద్రుఁడును "దైవమా! యెట్టి యాపద తెచ్చితివి? ఇవు డీముప్పు తప్పించుకొను నుపాయ మెద్ది?" అని చింతింపుచు తావడి నిలిచి యుండెను. రామకృష్ణుఁడు వారిం జూచి "స్వామీ! నేదయ్యమును గాను, భూతమును గాను. దేవరకరుణాకటాక్షమున స్వర్గమునకుం జని యచ్చటిభోగము లనుభ

వించి మీపితృజనప్రార్థితుండనై మీకు సౌఖ్యము సంపాదింప నీభువి కరుదెంచిన రామకృష్ణుఁడను. నన్నన్యునిగ భావింప వలదు. చంపఁబంచితి రనుకీను కింతయైన నాస్వాంతమున లేదు. ఆచార్యులమూన" అని వట్టుఁ బెట్టుకొని యాయిర్వురం దేర్చియుండ వార లాతనిం గవుఁగిలించుకొని "అన్నా! నిన్ను బన్నముల నందించి చంపఁబంచిన నిర్దాక్షిణ్యులము. మాయెడఁ గరుణించి మమ్ము మన్నింపు" మని యనేకవిధములఁ బ్రార్థించి యాస్థానమునకుం గొనిపోయి యచ్చో నత్యున్నతాసనమునఁ గూర్చుండఁబెట్టి తమపితృపితామహుల కుశలసంప్రశ్నములు గావింపఁ దొడంగిరి. అవుడు రామకృష్ణుఁడు స్వర్గవిశేషదర్పణము విప్పి దాని వారల కందిచ్చి దీని సావధానులరై చూచితిరేని విశేషము లింకను గోచరము లగును. మార్గాయాసమున నున్నాఁడను. కావున నే నిప్పటికిఁ బనివినియెదను" అని నిజావాసమునకుం జనియెను. ధరణీధవుఁడును సంతుష్టాంతరంగుఁడై రామకృష్ణుని దలంచుచుఁ గొలువు సాలించి నిజావాసమునకుం జనియెను.

రామకృష్ణుఁడు పండితుఁడు గాను రాజుం దర్శించుట.

మఱునాఁ డారాజదేవేంద్రుఁడు నిజసభాభవనంబునఁ గవిబుధనికరపరివేష్టితుఁడై గురునితో సంభాషించుచుఁ గొలువుండి విద్యాగోష్ఠి సలుపుచుండెను. అత్తఱిఁ దలవాకిటఁ గట్టఁబడియున్న నూతన పండితజనవిద్యాప్రకాశకఘంటానాదము వీనులకు వినవచ్చినది. అవుడు పుడమిఱేఁడు విబుధదర్శనోత్సుకుఁడై ఘంటానాదముతోడ నిజమోదము రెట్టింప దాని మరల మరల వినుచుండె. అవుడది మఱియొకపరి మొఱసినది. దాని విని పండితుఁడు రెండువిద్యల నేర్పరి యగునని యేర్పరించునను

య్యమున నాధ్వని మఱలమఱలఁ గర్ణగోచరముగాఁ దోఁచెడినది. దాని విని సభ్యులందఱును నత్యాశ్చర్యమున నుండిరి. అపుడు రాజోత్తముఁ డాపండితు నంతటితో ముగించి రమ్మని తెల్పుట కొకభటునిం బనిచె. వాఁడు రాజాజ్ఞానుసారముగ వచ్చి వృత్తాంతమును దెలిపెను. రామకృష్ణుఁడు దౌవారికపురస్కృతుఁడై వచ్చి రాజుకట్టెదుట నిలువంబడియె. రాజు నాతనిం జూచి వెఱఁగంది “నీనేర్చు విద్య లెన్నిగల” వనుడు నాతఁ డిట్లనియె. “స్వామీ! నానేర్చువిద్యల నెన్న నేఁడ్లుపట్టును. సులభమార్గమునఁ దెల్పెద నాకర్ణింపుఁడు. విద్యకు నొక్కప్రేక్షైన నీగంట బీఁటవాయు. దేవరసన్నిధానమునకుఁ బరీక్షార్థినై వచ్చియున్నాఁడను. కావున నాయభీష్టము దీర్చి నను నాస్థానకవిగాఁ గైకొన వేఁడెదను.” అనుపల్కులకు సభ్యులందఱును భయమందిరి.

రామకృష్ణుఁడు జ్యోతిషములోఁ బరీక్ష నిచ్చుట.

అపుడు రాజు సభాసదులఁ జూచి యీమహావిద్వాంసునిఁ బరీక్షించుటకుఁ దగుశాస్త్రమును దగుపండితుని నెఱిఁగింపుఁ డని యాజ్ఞయొసంగెను. అపుడు వా రందఱును నాలోచించి జ్యోతిషమున నీతని నాంధ్రకవితాపితామహుఁడు పరీక్షింపఁ దగు ననిరి. దానికి రాజును సమ్మతించెను. అపుడు పెద్దల పల్కు లాలించి పెద్దన తనలోఁ దా నిట్లని చింతించె “ఆహా! యిదేటివృత్తాంతము? వీరందఱును నాపైఁ ద్రోచియున్నారు. రామకృష్ణుని సామర్థ్యము మన మీవఱ కెఱుఁగము. ఎదిరి సామర్థ్యము స్వసామర్థ్యము నెఱుఁగక పరువులిడిన భంగపాటగును. గావున నూరకుండుట లెస్స యని యూహింప ననువుగా కున్నది. నన్నీవఱకు నీసభ్యులు బలుమానిసిగా నెన్నుచున్నారు. ఈతఱి నూరకున్నఁ బండితమాని యనరే? ఎట్లైనను నీయి

క్కట్టుఁ దప్పించుకొనుటకై యాకసన కందనిదియుఁ, బోఁకకుఁ బొందనిదియు నగు నొకసంప్రశ్నము గావించెదను. అనంతరము భగవంతుం డున్నాఁడు.” అని నిశ్చయించుకొని రామకృష్ణుం జూచి జ్యోతిషమున స్వర్గలోకవార్తావిశేషము లిపు డెఱింగింపుమనియె. అట్టి ప్రశ్నమునకు రామకృష్ణుం డాతని నుతించి ఇదె చెప్పెదఁ జూడుమని కన్నులు మూసి మిన్నుఁ జూచి యంగుష్ఠము లెన్ని ఛాయల లెక్కించి రెండుగీఱల గీచి యిట్లనియె. “ఓభూపతిపుంగవా! మనశిరములకు సూటిగ నిపుడు నాకమున నాకేశుఁడు కొలువై యున్నాఁడు. ఎదుట నాతనియానందమునకై రంభాద్యప్సరసలు నాట్యము సలుపుచు వినోదములు సేయుచున్నారు. ఇపుడు రంభపాదనూపురము గళితమై ధరాతలమునం బడుచున్నది. ఒకయామములోపల నది యిచ్చోఁ బడును. నాబుద్ధిచే నాలోచింప నది యిం దొకగిరిం బడును. “భవంతి న భవంతి చ” అను పార్వతీదేవి శాపముచే దీని స్థలము నిష్కర్షింప నలవి గాకున్నది” అనుడు రామకృష్ణుని పల్కులకు సభ్యులందఱును జిచ్చపాటున నుండిరి యథాకాలమునకు నూపురమొక్కటి ఘల్లుఘల్లున మ్రోయుచు నాతని యిష్టదేవతానుగ్రహంబున నొకగిరిం బడి రెండవదానికి దొర్లినది. అపుడు సభ్యు లందఱును రామకృష్ణుని బహుభంగులనుతించిరి. రాజును నాతనికి విశేషసమ్మానము గావించి “యీతఁడు మనకు లభించుట మన భాగ్యముసుఁడీ. ఈతని నష్టదిగ్గజములకు వలయువారిలో నొక్కనిగ నియమించితిమి. దానికి మీరు సమ్మతింపవలయు” ననుడు సభ్యులు విశేషానందంబున సమ్మతించిరి.

రామకృష్ణుఁడు వరాలపళ్లెరము నందుట.

ఇట్లు ప్రభుసన్మానమును గాంచి రామకృష్ణుఁడు నిజచిత్ర

వ్యాపారముల సకలజనవినోదములు గావించుచుండెను. ఇట్లుండఁగా నొకానొకదినమునఁ గృష్ణరాయఁడు వరాలుంచి యొక పళ్లెరము దెచ్చి నిర్దోషముగాఁ బద్యము సెప్పి దీని నందికొనుఁడని పండితుల కాజ్ఞ యొసంగెను. అపుడు పెద్దన లేచి నేనే పద్యముసెప్పెదనని యీ క్రిందిపద్యము సెప్పెను.

"మ. శరసంధానబలక్షమాదివివిధైశ్వర్యంబులం గల్గి దు
ర్భరషండత్వబిలప్రవేశచలనబ్రహ్మఘ్నతల్మానిన్
నరసింహక్షితిమండలేశ్వరుల నెన్నన్వచ్చు నీసాటిగా
నరసింహక్షితిమండలేశ్వరునికృష్ణా రాజకంఠీరవా."

అని తనయాశుకవిత్వనైపుణిం జూపిన పెద్దనకవిం జూచి నవ్వి రామకృష్ణుఁడు "తాతా! బిలముఁ జొచ్చినను రాజకంఠీరవా! రమ్మని తోఁకబట్టుకొని వెలికీడ్చుచున్నావు. ఇది దోషమే కదా! మఱి నేనువచించెదఁ జూడు" మని యీ క్రిందిపద్యము నుడివెను.

"మ. కలనం దావకఖడ్గఖండితరిపుక్ష్మాభర్త మార్తాండమం
డలభేదం బొనరించి యేఁగునెడఁ దన్మధ్యంబునన్ హారకుం
డలకేయూరకిరీటభూషితుని శ్రీనారాయణుం గాంచి లోఁ
గలఁగం బాఱుచు నేఁగె నీవ యనుశంకం గృష్ణరాయాధిపా."

అనుపద్యము విని మెచ్చి పెద్దనయు సభ్యులును నీతని కీపారితోషికం బీయఁదగు ననిరి. రాజును సంతసమునఁ దదనుసారము నద్దాని నాతని కొసంగెను.

——రామకృష్ణుఁడు కవిధూర్జటిరహస్యముం బ్రకటించుట.——

ఒకానొకదినమునఁ గాళహస్తిమాహాత్మ్యమును దెలిఁగించిన ధూర్జటి యనునొకకవీశ్వరుం డరుదెంచి కృష్ణరాయనితోఁ దనగ్రంథమునుగూర్చి ప్రశంస యొనరించెను. అపుడాతఁ

డాగ్రంథముఁ దెప్పించి సావధానముగఁ బరిశీలించి యాకవివాక్చమత్కృతి కెంతయు నలరి పండితులం జూచి——

"చ. స్తుతమతి యైనయాంధ్రకవిధూర్జటిపల్కుల కేలకల్గె నీ
యతులితమాధురీమహిమ?"

అనుసమస్య నిచ్చెను. పండితు లందఱు నేమియు నుత్తర మీఁజాలక యూరకుండిరి. అపుడీరామకృష్ణుఁడు లేచి "స్వామీ! నాకొకపక్షమువఱకు వ్యవధానం బిచ్చితిరేని గ్రంథమంతయుఁ జూచి దీనికారణం బూహించెదను. పిమ్మట దేవర చిత్తమునకు నున్న తెఱం గెఱింగించెదను" అని రాజును సమ్మతింపం జేసి రామకృష్ణుండు నాఁటనుండియు సభకు రాఁడయ్యెను. ఇట్లింటికడ నుండి యాపక్షాంతమున మాఱువేషంబు ధరియించి యాధూర్జటి యున్నయింటికిం జని రాత్రియగువఱకు నటునిటు దిరిగి యనంతరము మెల్లన నాయింటికడఁ బండియుండెను. నిశీథ మగుడు ధూర్జటి యిలువెడలి నడువం దొడంగెను. అపుడు రామకృష్ణుఁడు ధూర్జటికి దూరదూరంబుగ నుండి వెంటాడించి చనుదెంచుచుండెను. ధూర్జటియు దీని నేమియు నెఱుంగక యెప్పటియట్లు యొకనాగవాసంబు నావాసంబులోనికిం జనియె. రామకృష్ణుండును వెనువెంట వచ్చి యాగృహాము కడనె పవ్వళించి యుండెను. ధూరటి తడవులో నుండి వెలికిం జనుదెంచెను. అపుడు రామకృష్ణుం డాతనిపదంబులపైఁ బడి లేచి "స్వామీ! నేను రామకృష్ణుండను. యుక్తసమయముగాకుండ వచ్చియుండుటకు క్షమియింపుఁడు. నేను బనివినియెదను." అని యచ్చోటు వాసి త్వరతోఁ జనియె. అపుడు ధూర్జటి రామకృష్ణుం డిట్లు కాన్పించుటం జేసి వెఱఁగంది "యేమిదైవమా? ముందుగతి" యని కొంతతడవు చింతించి యింటికి వచ్చి

నిద్రించెను. మఱునాఁడు సూర్యోదయంబగుడు చెప్పినయట్లు కాల్యకృత్యములు దీర్చుకొని ధూర్జటి యొంటిప్రాణంబుతో నాస్థానంబునకుం జనుదెంచెను. అంతకుమున్నె రామకృష్ణుండు వచ్చి యొకచోఁ గూర్చుండి యుండెను. విభూతియు రుద్రాక్షులు మెఱయఁ గేవలము ధూర్జటివడువున వచ్చెడిధూర్జటిం గని రాయఁడు మిక్కిలి సంతసంబున:—

“చ. స్తుతమతియైనయాంధ్రకవిధూర్జటిపల్కులకేల కల్గె నీ
యతులితమాధురీమహిమ ?”

అనుడు రామకృష్ణుండు లేచి:—

“హా తెలిసెన్ భువనైకమోహనో
ద్ధతసుకుమారవారవనితాజనతాఘనతాపహారిసం
తతమధురాధరోదితసుధారసధారలఁ గ్రోలుటం జుమీ.”

అనుడు రాజును సభ్యులు రామలింగము పల్కులకు నెంతయు నవ్విరి. ధూర్జటియుఁ దలవంచుకొనియెను.

రామకృష్ణుఁడు సహస్రఘంటకవి నోడించుట.

ఒకానొకదినమున రాజదర్శనార్థమై సహస్రఘంటకవి యగు హెగ్గడరాజు సర్పన యనునాతఁడు వచ్చి సముచితంబుగఁ దనరాక నెఱింగించి పుచ్చె. సహస్రఘంటకవిరాక విని రాజు మిగులఁ జింతించి పండితుల రావించి యిట్లనియె. “ఓసభ్యులారా! సహస్రఘంటకవి వాదార్థియై వచ్చియున్నాఁడు. ఇచ్చో నాతని కీడగువా రున్నట్లు గానరాదు. కర్తవ్యం బెద్ది? మన సభకుఁ బండితసభ యనుమాట నేటితో ముగియ నున్నది. దీనికి మీ రేమిచేయనున్నా”రనుడుఁ బండితు లల్కి మొగంబులు వెల్వెలఁ బాఱ, బయలు సూచుచు డోలాయమానమానసులై యొకరి నొకరు వీక్షించుచు గుసగుసలాడ నారంభించిరి. ఇట్లు కొంతసే పుండి వారందఱుఁ బెద్దనను దలంచికొని

“పెద్దన మనకుం బెద్ద. కావున మనల నుద్ధరింప నతఁడే సమర్థుం” డని యాతని నుపాయము చెప్పు మనిరి. అతఁడును నించుక చింతించి వికసన్ముఖుఁడైన ప్రభునిం జూచి యిట్లనియె. “స్వామీ! యిట్టితంత్రం బెచ్చోటనైనఁ గాంచితిరే. రామకృష్ణుఁడు మనల నుద్ధరింప సమర్థుం డయ్యును సమయం బగుదు నిజప్రతాపము గుప్తము సేసి వానరాలాపము లాలింపుచు మిన్నకయున్న పవమానసూనుంబలె నున్నాఁడు. అట్లు గావున నీతఁ డా యంజనాసుతుమాడ్కి రాజకార్యమును బంధుకార్యమును జక్కంజేయఁగ విరోధిసముద్రంబవలీల దాఁట నున్నాఁడు. దేవర యాజ్ఞ యొసంగుఁ” డనుడు, రాజును మిగులం బొంగి రామకృష్ణుఁ జూచి “నీ విక్కార్యము నెఱవేర్ప నుత్సహింపు” మనుడు రామకృష్ణుఁడు భాసురమందహాసవికసితముఖపంకజుండై యేకగ్రీవంబైనసభం జూచి యిట్లనియె. “పండితర్షభులారా! నా కీవఱ కట్టిసామర్థ్యము లేకున్నను మహాకవివరామోఘవాక్పటిమచేతను బుధజనాశీర్వాదముచేతను ప్రభునియాజ్ఞచేతను గట్టెదిని. తొల్లి యంజనాసూతి వృద్ధభల్లూకాధిపుచే నుత్సహింపంబడియేకదా స్వామికార్యనిర్వాహం బొనర్చె! అట్లే నే నీ వృద్ధుని మాట పాటించి పగతు నశ్రమంబున గెల్చి రాజ్యకార్యనిర్వాహం బొనర్చెద. కావున విరోధివలన భయ ముడుగుఁడు. ఎల్లి యాతని నేలికదర్శనమునకు రాఁబంపుడు. అపు డేను లక్షఘంటకవినామమున వేషధారినై వచ్చెద. అనంతరవృత్తాంతము తనంతనే విస్పష్టం బగును. నే నిపుడే పనివినియెదను.” అనుడు రాజు వల్లె యని తనయాస్థానము పాలించి సర్పనకు మఱునాఁడు దర్శనమునకు రా నాజ్ఞ యొసంగెను.

నర్సనయు మఱునాఁడు రాజాజ్ఞానుసారంబుగఁ జనుదెంచి రాజమందిరద్వారమున నిలిచి ప్రతిహారులవలన నాత్మాభర్తకుఁ దనరాక యెఱింగించి పుచ్చెను. అపు డారాజు సహస్రఘంటకవిం దోడ్కొని రాఁదగువారలం బనిచె. వారును నాతని సగౌరవంబుగఁ దోడ్తెచ్చిన నాధరణీజానియు సామంతజనపరివృతుండై కతిపయపదంబులు దూరము నడిచి యెదురుగ వచ్చి కవిం గౌరవించి యాస్థానమునకుం దెచ్చి యర్ఘ్యపాద్యము లొసంగి ధన్యుండ నైతి జుడీ యను నవసరంబున, దౌవారికుం డొక్కరుండు వచ్చి రాజుం గైవారంబునేసి "దేవరా! హాజారమున లక్షఘంటకవి యను నొకమహానుభావుండు దర్శనార్థంబై వచ్చియున్నాఁడు. సెలవే" యనుడు, రాజు సభ్యులం జూచి "యాహా! యిది బహుసుదినంబు. పండితులపైఁ బండితులేతెంచుచున్నారు. వారి నిటకుఁ దోడ్కొని రాఁ దగువారిం బంపుఁ" డని తిమ్మర్సున కాజ్ఞ యొసంగె. అతండును గొందఱు బుధజనులం దోడ్కొని వేషధారికడ కేఁగి రాజాజ్ఞఁ దెలిపెను. అతండును రాజానుమతంబు దెలిసి లోనికిఁ జనుదెంచుచో శిష్యజనులకుఁ బాఠంబు లుపన్యసింపుచు జను లచ్చెరువంది చూడ సభామంటపంబు సమీపించె. అంత నాభూకాంతుం డెదురుగఁ జనుదెంచి నితాంతభక్తి నాతనిపదంబుల కెఱఁగి సభాభవనమునకుం దోడ్కొనివచ్చి నిజసింహాసనపురోభాగమున నున్నయత్యున్నతాసనమునఁ గూర్చుండ నియమించి బహుమానపూర్వకముగఁ బూజలు సేసి నిజసింహాసనమున నుండెను. ఇట్లు కూర్చుండియున్న రాజశిఖామణిం గాంచి వేషధారి యచ్చోనుండి విద్వజ్జనంబులఁ జూపి మృదుమధురభాషణముల వారివారి నామములును సామర్థ్యాతిశయములు నడుగం

దొడంగెను. అనంతరము తమ యెడమ ప్రక్కను గించిదున్నతాసనమునఁ గూర్చుండియున్న నరసన్నదిక్కు మొగంబై వీరెవ్వార లనియె. రా జాతఁడు సహస్రఘంటకవి యని తెల్పెను. తెల్పిన నతఁడు "వీరు సహస్రఘంటకవులా? వీరి నామం బేమి?" యనుడు "ప్రెగడరాజు నర్సన" యని వాక్రుచ్చె. అపు డతనితో ముచ్చటింప నుద్యుక్తుం డైన ట్లభినయించి "స్వామీ! యీకవిశిఖామణిముఖము చూచినతోడనే సంభాషింప మనస్సున నుత్సాహము కల్గుచున్నది సెలవే" అనుడు రాజు లక్షఘంటకవిం జూచి "విద్వా నేవ విజానాతి విద్వజ్జనపరిశ్రమమ్." అనునట్లు మీమీసామర్థ్యబోధంబునకై సంభాషింప దగు" ననుడు రామకృష్ణుండు మందహాసకందళితముఖారవిందుండై నర్సన కవిం జూచి యిట్లనియె.

"అరసికజనసంభాషణముకంటె రసికజనవాక్కలహము మేలు" అని యున్నది. కావున నేనిపు డామేలిపని నొనర్ప గమకించుచున్నాఁడను కినియకుఁడీ" అని యాతని బుజ్జగించి, "స్వామీ! నా కొకటిరెండు సంశయము లున్నవి. ఆసందియములఁ దొలంగించి నామనస్సును నిష్కళంకముగఁ జేయుఁ" డనుడు, నర్సన "అబ్బా! నేనంతవాఁడనే? అయిన నాయెడం గరుణించి యాప్రశ్నము లానతిచ్చిన విని కొంత తనిసెదను." అనుడు రామకృష్ణుం డిట్లనియె. "పండితవర్యా! నా కీవఱకు నుక్తలేఖనంబునఁ బ్రజ్ఞావంతుండును, దప్పులు దిద్దుటయందు నేర్పరియు నగు పండితుండును, కవియుఁ గాన్పించఁడయ్యె. మీర లేమైన వీనిని నేర్చి యుంటిరే? అనుడు నర్సన గర్వించి "యిస్సిరో! యీతం డిట్టిప్రశ్నములా నన్నడుగుట. ఈతనిచేవ తెలిసినది." అని నిశ్చయించుకొని "పండితోత్తమా! మేలు

మేలు! గొప్పసంశయము లడిగితిరి. కవికి ముఖ్యముగా వలయు నీరెంటిని నేర్చి యుండకున్న నేపండితుండును గవి యగు టెట్లు గల్గు? నాశిష్యు లందఱును మొదట నాకడ నీరెంటినే యభ్యసింతురు. వలయునేని నాశిష్యుం డొక్కరుండు మీకు నుత్తరం బిచ్చి మిమ్ముఁ దృప్తి నొందించును. ఇట్టి ప్రశ్నము వేదమా! శాస్త్రమా! నేను యోజించుటకు?" అని నర్సన లక్షఘంటకవి యను భయ మింతయైన లేక యహంకారమునఁ బల్కినఁ గనలి రామకృష్ణుండు "స్వామీ! మీశిష్యులకుం గఱపిన తెలివిఁ గెలిఁగింపుఁడు. చూడ వేడుక గల్గుచున్నది. నా నుడువు పద్యం బిపుడు వ్రాసి నన్ను గారవింపుఁడు." అని తనచేతి యాకును ఘంటము నందిచ్చి:—

"క. త్భ్రవ్వఁట బాబా తలపై, ఫువ్వఁట లాబిల్లి వల్వ బూచఁట చేఁగుం
బువ్వఁట చూడఁగ నుసులు, క్కవ్వట యరయంగ నట్టిహారునను జేజే"

అని చదివి వ్రాయుము వ్రాయు మని వేగిరింపుచు, నర్సన మొదటియక్కరము నుచ్చారణానుసారముగ వ్రాయఁజేయూఁడక క్రిందుమీఁదు చూచుచు నొకపరి వ్రాసినయక్షరము మరలఁ దుడుపు పెట్టుచు నింకొకవిధముగ లిఖించి దానిం జెఱిపి వేయుచు నీతీరున నదియే వ్రాయుచునుండె. అపుడు రామకృష్ణుం డాతనిం జూచి "చాలు! చాలు! నీకిందుసంపూర్ణ పాండిత్యము గలదు ఇఁక దప్పులు దిద్దుటయం దెట్టిప్రజ్ఞ గలదో దానింగూడ సభ్యులు చూడఁ దలఁచి యున్నారు. ఇదె యీపద్యములోనితప్పుల దిద్దు" మని యీ క్రిందిపద్యము చేతి కిచ్చెను:—

మ. "గవనీహారగు రామపద్మ ధళరంగత్కీర్తిచాణూరమ
ద్ధనశుక్రార్కిక శేఖరాణ్మృగపతీ త్రైలోక్యధామోదరా
యనగాళంఖర వాంచితార్థద గదాద్యస్త్రైకపాణీజనా
ర్ధనవాసేకపవైర విగ్రహముకుంధా మిత్రవింధాదిపా."

దీనిం జూచి నర్సన పైకిఁ దప్పులుగా నగపడుచుండునట్టి చాణూరమద్ధనాదిశబ్దంబులఁ గొన్నిటిఁ జాణూరమర్దనమొదలగు రూపములుంచి దిద్ది యాతనికిం జూపె. రామలింగ మపుడు పక్కున నవ్వి సభాసదులం జూచి యిట్లనియె. "ఆహాహా! యీ మహాకవిప్రజ్ఞావిశేషము లమేయములు. తనకుఁ దెలియని వన్నియుఁ దప్పులఁట! నాపద్యంబునఁ దప్పు లున్నవియఁట! చూడుఁడు!" అని తా నాపద్యము క్రమముగ నన్వయించి చాణూర మద్ధన మొదలగు శబ్దములకుఁ జాణూరమత్ హన అని విరిచి యర్థము సెప్పి సభ్యుల నాయర్థమునకు మెప్పించి నర్సనం జూచి యిట్లనియె:—

చ. తెలియనివన్ని తప్పు లని దిట్టతనాన సభాంతరంబునన్
బలుకఁగఁ రాకురోరి పలుమాఱు పిశాచపుపాడగట్ట నీ
పలికిననోట దుమ్ము వడ భావ్య మెఱుంగక పెద్దలైనవా
రల నిరసింతురా ప్రెగడరాణ్ణరసా విరసా తుసా భుసా.

అని యంతటితోఁ బోనీయక.

"చ. ఒకనికవిత్వమం దెనయు నొప్పులు తప్పులు నాకవిత్వమం
దొకనికిఁ దప్పు పట్టవని యుండెను కాదని తప్పు పట్టినన్
మొకమటు క్రిందుగా దిగిచి ముక్కులుపోవనిఱంపకత్తితో
సికమొదలంటఁగోతు మఱి చెప్పనఁ గొట్టుదుమోముఁదన్నుదున్."

అని రామకృష్ణుఁ డుక్కుమిగిలి ధిక్కరించిన నక్కవిశిఖామణి యేమియు ననఁజాలక లజ్జితుం డై తన రాకఁ దిట్టుచుఁ జెఱుచెమ్మట మొగమ్మునఁ గ్రమ్మఁ దల వాంచి కాల నేల వ్రాయుచు నూరకుండెను. అంతట రాజు నాయిర్వురం జూచి కార్యము మించుటకుఁ జింతించి యూరకుండుట తగనిపని యని యెంచి లేచి వారికరంబులు నిజకరంబులఁ బట్టి వజ్రం బెన్నం

పైన వజ్రంబునకుఁ దక్కువ యగునే! మీరిరువురు సమానులే యగుదురు." అని యాయిర్వురకుఁ గాంచనాంబరాభరణంబులు చీనిచీనాంబరంబులు నిచ్చి విశేషధనము నొసంగి యాపండితులకు సెలవొసంగెను. అపుడు కపటక్రియానిపుణుం డగు రామకృష్ణుఁడు రాజుం జూచి, "స్వామీ! పండితమాని యగు నీతని 'కీపండితగండ' యనుపెండేరం బుండఁదగునా యనుశంక వొడముచున్నది. దేవరచిత్త" మనుఁడు నర్సన వేషధారి పల్కు లాలించి వాని యభిప్రాయమును గ్రహించి త్వరతోఁ దనకాలియందియ నూడ్చి లక్షఘంటకవి కిచ్చి రాజుకడఁ బని విని విధిం దిట్టుచు వచ్చినత్రోవం జనెను. రాజును లక్షఘంటకవికి సెల వొసంగి నిజావాసమునకుం జనియె. సభ్యులు లక్షఘంటకవి ప్రజ్ఞావిశేషంబులఁ దలఁచుచు యథేచ్ఛం జనిరి.

రామకృష్ణుఁడు భట్టుమూర్తివలన ముత్యాలహారముం గైకొనుట.

ఒకానొకదినంబున భట్టుమూర్తి కృష్ణరాయల నీక్రింది పద్యము సెప్పి నుతించె న దెట్లన్నను:—

"క. నరసింహకృష్ణరాయని, కర మరు దగుకీర్తి యొప్పెఁ గరిభిద్గిరిభిత్
కరికరిభి ద్గిరిగిరిభిత్, కరిభిద్గిరిభిత్తురంగకమనీయం బై."

దీని విని రాయఁడు మిగుల సంతసించి తనమెడ వ్రేలుచున్న తారహారం బాభట్టుమూర్తి మెడఁ గీల్కొల్పెను. దాని ధరియించి భట్టుమూర్తి పండితసభలోఁ దారామధ్యస్థితుం డగుచంద్రునిభంగిఁ బ్రకాశింపఁ దొడంగె. ఇట్టిగౌరవం బీతనికిం గల్గుటం జేసి సభ్యు లేరును సమ్మతింపరైరి. కావున నిందలిముఖ్యపండితులు కొందఱు సభచాలించిన యనంతరము రామకృష్ణునియింటికి వచ్చి యాతనిరాకకు వేచియుండిరి. అతఁడును గొంతరాత్రి కింటికిం జనుదెంచె. అపు డీపండితులు సకరు

ణంబుగా నాతని కిట్లనిరి. "ఈవఱకు రాజు మనలనందఱను సమానంబుగ గారవించుచుండె నని తలంచుచుంటిమి. అది యెంతయు నేఁటికిఁ దెల్లంబయ్యె. భట్టుముందట మన ముప్పానకును నూరగాయకుంగూడఁ గొఱగా మని రాజునకుం దోఁచియున్నది. ఇట్లుండ మన మిచ్చో నుండుటలాభ మెద్ది? దేశాంతరగతుల మైన నీవంత కొంత మానును." అనుడు రామకృష్ణుఁడు వారలం జూచి "కడచినదానికి వగచుట గతజల సేతుబంధనము. కర్తవ్యము నిర్ణయించిన నాకుం బోలిన సహాయంబు సేసెద." అనుడు వార లాతనిం గాంచి "యీయుపాయంబు దోఁచకుండుటచేతనే కదా నీకడ కరుదెంచితిమి? ఏదియేని యుపాయము చేసి మమ్ము నుద్ధరింపుము." నావిని రామకృష్ణుఁ డిట్లనియె. "నాకుంబోలిన యుపాయంబు చెప్పెద వినుండు చేతఁగాని పరువులిడుట నాచేతఁగాదు. ఎట్టియుపాయంబుననైన నా భట్టు మెడం బెట్టియున్నహారంబు తోరంబుగఁ బట్టి నా మెడ నిడికొని వచ్చెద. ఇది మీకు సమ్మతంబె?" అనుడు వార లగుం గాక యని తమయంగీకారమును దెలిపిరి. అపుడె బయలువెడలి రామకృష్ణుఁడు భట్టుమూర్తి మునకిపట్టు చేరి యొకభటునిచేఁ దన్రాక నాతనికిఁ జెప్పి పుచ్చె. రామకృష్ణుఁడు వచ్చియున్నాఁ డనుపల్కు విని కడు నుల్కి కారణం బేమని మూర్తి కడుఁ జింతించి యేమియుఁ గానక తుద కేదియో మూఁడెగెనని యెంచి యొంటిప్రాణంబుతోఁ జనుదెంచె. అపుడు రామకృష్ణుఁ డెదురుగఁ జని యాతని గాఢాలింగనంబు సేసి యిట్లనియె. "ఓయీ! నాయుల్లం బిపుడు గదా చల్లనయ్యె. ఇంతదనుక నేనిట నుండు పండితులమాటలకు లోనై నిన్నన్యునిగ నెంచి నీప్రజ్ఞాతిశయంబులకు సహింపలేనైతి. ఈదినంబుతో నా సంశయంబు

లన్నియుఁ జూపె. నామనంబు నిష్కళంకం బగుటను నేస్తంబున కాసవొడమెను. కావున నాయాప్తితంబు సమకూర్చుకొన నీకడ కరుదెంచితిని. నీవును బరేంగితజ్ఞానివి గావున మద్వాంఛితార్థంబు నొసంగుదువు." అను రామలింగనిపల్కుల కేమియు ననఁ జాలక వెలఁగంది చూచుచున్న భట్టుమూర్తిం జూచి యాతఁ డిట్లనియె. "ఓయీ! నిన్నుం జూడఁజూడ నీకవితసరసతయుఁ బ్రజ్ఞావిశేషంబులు నుతియింప నుత్సాహంబు వొడముచున్న యది. నీ ప్రజ్ఞావిశేషంబు లల్పంబులే?

"గీ. అల్లసాని పెద్ద నల్లిక జిగిబిగి, ముక్కుతిమ్మనార్య ముద్దుపల్కు
పాండురంగవిభుని*పదగుంఫనంబును, కాకమానురాయ నీకుఁ దగుర."

అను రామకృష్ణుని మధురవాక్యంబులు వీనులకు నమృతంపుసోనలై సోఁకిన భట్టుమూర్తి పెల్లుబ్బి వెల్లువయై పొలు నానందంబునం దేలి నిజకంఠలగ్న తారహారం బూడ్చి యాతని మెడ నిడి గాఢపరీరంభ మాచరించి లోనికిం దోడ్కొని చని యున్నతాసనంబునం గూర్చుండఁబెట్టి, యర్ఘ్యపాద్యంబు లొసంగి కర్పూరతాంబూలం బందిచ్చి "యిదియే నేస్తంపు విడెం" బని తెల్పెను. రామకృష్ణుం డట్లే దానిఁ గైకొని పోయివచ్చెదనని తెల్పి నిజగృహంబున కేతెంచి తనరాక కెదురుచూచుచున్న పండితులం గాంచి, "యిదె మీహారంబు. మీయిష్టానుసారంబుగ దీని వాడికొనుం" డని వారిపైఁ బడవైచె. దానికి వారం దఱును గడు సంతసిల్లి "యోయీ! దీని హరింపను ధరింపను నీవ సమర్థుండవు. కావున నీకుఁ దీని మేమందఱము బహుమానంబుగ నిచ్చితి" మని యతనిమెడ దానినుంచి యథేచ్ఛం జనిరి.

* పద్యంబుహరువును. పాఠాంతరము.

ఇట భట్టుమూర్తి యప్పుడే రాజదర్శనార్థము చని తనరాక యాతని కెఱింగించి, పుచ్చిన నాతఁడు భట్టిట్టిసమయంబున వచ్చుటచే నాతని కేద్దియేని యాపద సంభవించుటగా నిశ్చయించి దిగ్గన లేచివచ్చి నీరాకకుఁ గారణం బే మని యడిగెను. అప్పు డాతఁడు నవ్వుచుఁ జిన్నవిన్నపం బని రామకృష్ణుఁడు స్నేహార్థియై వచ్చి పల్కినపల్కు లన్నియుం దెల్పె. వాని విని రాజును గడు సంతసించి యీతఁ డొక్కఁడు మనవాఁడై యుంటం జేసి తక్కుంగలపండితుల నశ్రమంబున గెలువవచ్చును. మన కీదినంబు మిగుల సుదినంబు. ఎల్లి యెల్లవృత్తాంతంబు మాటలాడుదము. చను మని యారాత్రి నిద్రించి మఱునాఁడు రాత్రి వృత్తాంతంబు మనంబునకు సంతోసంబు పుట్టింప నాస్థానంబునకు వైళంబ వచ్చి రామకృష్ణుం బిలిచి యిట్లనియె. "ఓయీ! పైత్యరోగికిఁ బాలు రుచ్యంబులుగాక తదారోగ్యాంతంబున దాని మేలిగుణంబు లగపడునట్లు భట్టుమూర్తిగుణంబు లిపుడిపుడు గొప్ప పండితులకుఁ గాన్పించెడినికంటే?" అనుచు నవ్వి "దేశర యట్టిపండితు లెవ్వరో యెఱిఁగించిన ననంతరవృత్తాంతంబు మనవి సేయుదు" ననుడు రాజు తొల్లింటిపద్యము చదివెను. దానికి రామలింగఁడు నవ్వుచు, నా పద్యము మరలఁ జదివి తుదిని 'కాక, మానురాయ నీకుఁ దగురా' అని 'కాక' అనుదాని వేఱుచేసిన, రాజు నీయభిప్రాయంబు స్పష్టీకరింపు మనియె. అపుడు రామకృష్ణుఁడు భట్టుం జూపి "యీతనికంటెకము దీయించిన మనసంశయము లుండ" వనుడు రాజు దాని కాజ్ఞ యొసంగె. అపుడు రామకృష్ణుం డతనివీపునను న్న తామరం జూపి యితఁడు కూర్చుండెడుస్థలంబున నున్న స్తంభంబుఁ జూపి "మానురాయ నీకుఁ దగురా," అని యర్థంబుగాని యింకొకటి

గాదనియె. దాని విని రాజును తేజు చెడి యూరకుండె. భటే ముయుఁ బల్కనే లేకపొయ్యెను.

రామకృష్ణుఁడు వసుచరిత్రకృతి నాక్షేపించుట.

భట్టు రామరాజభూషణుఁడు వసుచరిత్రను రచియించి తెచ్చి సభలో వినిపింప నుండ రామలింగ మొకచిత్రకథ చేసె. అదెట్లనిన:—

ఒకానొకదినంబున భట్టురామరాజభూషణుఁడు పెద్దన మనుచరిత్రపాకచమత్కృతికి మనంబున నీర్ష్య యట్లు తానును నొక రసవత్ప్రబంధంబు గల్పింప నుత్సహించి రాయల కెఱింగించిన నాతఁడు కర్పూరతాంబూలజాంబూనదాంబరాభరణంబు లొసంగి కృతి నిర్మింపు మనుడు రామభూషణుం డత్యంతానందంబునం జని మిగులఁ బరిశ్రమం బొనర్చి మనుచరిత్రకు నెక్కుడు రసోదంచితం బగువసుచరిత్ర యనునొక గ్రంథంబు రచియించి కృతి నొసంగ రాజున కెఱింగించిన నాతఁ డొక శుభదినంబున సభ సేసెద నని యాజ్ఞ యొసంగెను. అపుడు రామభూషణుండు రాజున కొకవిన్నపం బని యిట్లనియె. 'దేవర రామకృష్ణునివృత్తాంత మంతయు నెఱుంగుదురు గద! ఇట్టిదుష్టుఁడు ముందు తమసభ కేతెంచిన నాకష్టంబు గట్టెక్కదు. కావున నాతని నాఁటిదినంబు సభకు రాకుండ నుత్తరం బొసంగవలయు." అనుడు రాయఁడు రామలింగనిచేష్టల నాలోచించి "పరరంధ్రాన్వేషి యగునీతం డెద్దియైనఁ బల్కనోపును. అపుడు నామది కెట్లు దోఁచునో! కావున వీని నాఁటిసభకు రాకుండ నుండుటయే కర్జం" బని తనభటులకు నట్లుత్తర మొసంగి రామలింగనికి నట్లాజ్ఞ యొసంగె. అట్టిరాజాజ్ఞకు మిగులఁ గుపితుం డై రామకృష్ణుండు తనలోఁ దా నిట్లు చింతించె.

"హా! భట్టిట్టి సాహసకార్యం బొనర్చె. ఏ నెన్నండేనియు వీనికిఁ గీడు దలంచి యుంటినే? ఇట్టి నన్ను నిష్కారణవైరంబున నవమానింపఁ దలంచె. తన్నుఁ గట్టుత్రాళ్లు తాన తెచ్చికొన్నట్లు నాకు భంగంబు సేయఁదలంచె. ఈతని ప్రబంధంబున కేదియేని యంతరాయంబు గల్పించి రాజు వినకుండ నుండునట్లు సేసెదఁగాక" యని యిష్టదేవతకు నమస్కరించి తానొక ముసలియుప్పరివేషంబు దాల్చి సభామండపసమీపంబునఁ బనిసేయు నుప్పరులం గూడి యుండెను.

అంతట శుభదినంబునఁ బ్రభునియాశింగంపు జనులు సభకు నలంకరణం బొనరించిరి. రాజును సర్వసేనాపరివృతుం డై నిజభవనంబు వెడలి నేతెంచి కొలువు దీర్చియుండె. అపుడు రామభూషణుండు తననేర్పు సభ్యులందఱకు విస్పష్టంబు సేయఁ దలంచి యొకయున్నతాసనంబునఁ బ్రభుసన్నిధిం గూర్చుండి యొప్పిదంబు లగుగీతంబుల మంగళగీతంబులు పాడుచు స్వకృత కృతిముఖశ్లోకంబున సుశ్లోకుం డగుకాముకోస్థితికు వర్ణించి చెప్పిన "శ్రీభూపుత్రి వివాహావేళ" అను పద్యంబు చదివె. అపుడు దూరంబున నుండి 'యాఁగుఁ డాఁగుఁ' డని యొక్క ధ్వని వీతెంచె. అట్టి ధ్వని కర్ణగోచరం బైనతోన సభికులందఱును నుల్లంబులు తల్లడిల్ల నివ్వెఱఁగంది యుండిరి. నిశ్శబ్దంబుగ నున్నసభామధ్యంబునకు నుప్పరులమధ్యంబు వెలువడి యొకముసలి యుప్పరి తనచే నున్నకట్టెయుఁ బారయుఁ బాఱవైచి "పాయనా లచ్చి" యని కేకవేసి గుండెలు మోఁదికొనుచు రాజసన్నిధి కేతెంచి "సామీ! యేలిక మేలు గోరి యీకవి కవితంబు సెప్పఁడు. నేటితోన ప్రభునకుఁ బ్రజకు ఋణంబు సెల్లె. ఇఁక నేమి సెప్పుదు" ననుడు రాజు

'కారణంబే' మని యడిగె. అపుడు ముదుసలియుప్పరి రాజుం జూచి "యయ్యా! కొంతబూది తెప్పించిన నున్నరూ పెఱిఁగించెద" అనుడు రాజు నట్లు గావించె. ఆభూతి గొని యుప్పరి తనయఱచేత నొకబరి సేసి 'శ్రీ' యనునక్కర మందు వ్రాసి, 'భూ' అని చేతికడ నోరుంచి పల్కె. దానిచే భూతియం దున్న 'శ్రీ' రూపుమాసె. దాని రాజునకుం జూపి యిట్లనియె. "ఏలికసంపదనెల్ల నీభట్టిటిచెట్ట వెట్టి తొలఁగించె చూచితిరే! భూతిలోనిశ్రీ దొలంగె. ఇట్టికబ్బ మందుట కర్జంబు గాదని నాకుఁ బోలినట్లు వక్కాణించితిని. ఇఁక దేవరచిత్తంబు" అని యాయుప్పరి యచ్చోటు వాసి చనియె. రాజును నేమియుఁ ననఁ జాలక మఱియొకదినంబున నీగ్రంథంబు చూచెదమని యాస్థానంబు చాలించి యథేచ్ఛం జనియెను.

వసుచరిత్రమును పిండములపయి ధారపోయించుట.

అనంతరము రామరాజభూషణుండు విచారసాగర నిమగ్నుండై పుస్తకంబు హస్తంబున నిడికొని యిల్లు సేరి విఘ్నకారుం డగునాముదుసలియుప్పరి యెవ్వం డగునని యూహించి రామకృష్ణుం డగునని నిశ్చయించి స్వయఁకృతాపరాధంబునకు వగచి యుపాయాంతరంబు లేమింజేసి యాతనిపదంబు లాశ్రయించి కార్యంబు పొందుపఱిచికొందుఁ గాకయని నిశ్చయించుకొని యాతనికడ కేఁగి చేతులు పట్టి నాయజ్ఞానంబు సైఁపుమని యిట్లనియె. "అన్నా! నే నిన్నవమానింపఁదలఁచి కావలసినట్టు లవమానంబుఁ బొందితి. ఇపుడు నాకు జ్ఞానంబు వచ్చెను. ఇఁక నాయందుఁ గరుణించి నాకృతి రాజునకు శ్రుతిగోచరమవున ట్లొనరించిన నీకు బహుపుణ్య ముండును. అంతటితో న నాయుల్లంబు చల్లనగు" అని దీనాననుండై ప్రసన్నుండై యున్న

రామరాజభూషణుం గాంచి సదయుండై రామకృష్ణుం డిట్లనియె. "ఓయీ! వగపకుము. ఎవ్వఁడో నీవిరోధి నీ కిట్టి విఘ్నం బొనరించె. అయిన నేమాయె. నేను రాజుకడ కరిగి నిన్నుఁగూర్చియు నీగ్రంథంబుఁగూర్చియు నాతనికి నెక్కుడుగఁ దెల్పి కార్యం బనుకూల మవున ట్లొనరింపఁగలదను. ఇదె పోయివచ్చెద" నని యప్పుడ ప్రభువుకడ కరుదెంచి యాతనితో నిట్లనియె. "దేవరకు రామభూషణుండు నాఁడు కృతి నొసఁగ రా నాతనిదురదృష్టంబున దానికి నంతరాయంబు సంప్రాప్తంబయ్యె. నాటం గోలె యాతం డన్నపానంబులు మాని దుఃఖంబునఁ గృశించుచున్నాఁడు. దేవర దాని నొకపరి విన్నంతమాత్రంబున నాతఁడు సంతుష్టాంతరంగుం డగును. కావున నాతనిఁ గరుణింపఁ దగును." అనుడు రాజును గొంతదడవు చింతించి "యోయీ! మున్ను కృతి నందక తిరస్కరించి మరలనాగ్రంథంబు విన మనమెట్లుత్సహించుదుము." అనిన రామకృష్ణుఁ డిట్లనియె. "సందియంబు దేవరడెందంబునఁ గ్రందుకొని యున్న దేని యొకయుపాయంబు సేయుదము. గతించినవారి కేరికైన నీకృతి నిచ్చి యనంతరము దాని నిటఁ దెచ్చున ట్లొనరింతము. ఇతరులు కృతిపతులైన గ్రంథంబు మనము వినుటకు శంక యుండదు. దోషంబులు గ్రంథంబున నుండునేని తద్దోషంబులు కృతిపతిని బాధించుఁగాని శ్రోతల కేమి? కృతిపతి గతించి యుండుటచే నాతని నైన బాధించు ననుభయంబు లేదు" అనుడు రాజును దానికి సమ్మతించె. అప్పుడు రామకృష్ణుఁడు భట్టుకడ కేతెంచి యావృత్తాంతమంతయుఁ దెల్పి కృత్యాదిని నాశ్వాసాన్త్యంతములు మార్చి వైళంబ తెమ్మనుడు నాతఁ డట్లొనరించెను. అనంతరము రాజున కీవృత్తాంతంబు రామకృష్ణుఁడు దెల్పిన నాతఁడు సంత

సంబున దాని వినుటకు సెలవొసంగెను. పిమ్మట రామరాజభూషణుఁడు వసుచరిత్రము నామూలాగ్రంబుగఁ జదివెను. దాని సావధానముగ విని రాజాతని ప్రజ్ఞావిశేషంబుల కెంతయు నలరి యిట్టిరామభూషణకృతికిఁ దాఁ గృతిపతి గాకుండనట్లు నుండుపండితు లీదుస్తంత్రంబు గావించి రని యెంచి మిగుల విచారించి రామభూషణు నోదార్చి నీకష్టసుఖంబులకు నేఁదోడై యుందును. భయ ముడుగు మని యభయదానం బొసంగి నాఁటనుండియు నాతనిఁ గంటికి ఱెప్పయుంబలెఁ గాపాడుచుం డెను. వసుచరిత్రంబు చదువుసమయంబున రామభూషణుని రామకృష్ణుం డచ్చటచ్చట శ్లేషలలోఁ దప్పు లెన్నుచుఁ బరిహాస మొనర్చెనన్నియుం గలదు. మూసలిమానులు అనుశబ్దము ద్వ్యర్థి గాఁ బ్రయోగింప రామభూషణుని విశేషముగ రామకృష్ణుం డధిక్షేపించె నని పేర్కొనంబడును.

పయిఁ జెప్పియున్న కథకు విమర్శనము.

ఈకథ యిదివఱలోనున్న పుక్కిటిపురాణముంబట్టి వ్రాయం బడినది. ఇందులోఁ గొన్నికొన్ని విపరీతసంప్రదాయంబు లుండుటంజేసి యాయాభాగంబులు నమ్మఁదగ వని నొక్కి వక్కాణింపవలసివచ్చె. అవి యెవ్వి యనిన:—

తొలుత నీగ్రంథంబు కృష్ణదేవరాయలసభలోఁ జదువంబడె ననియు నాతని గృతినందనీయకుండ రామలింగము విఘ్నంబు గల్గించి యనంతరము మృతు లగునితరవంశీయుల కిప్పించె ననియు దానింబట్టి యీగ్రంథంబునందుఁ గృష్ణరాయల నాంకితంబు లేక యితరుని యంకితం బున్నట్లును వాడుక గలదు. ఈగ్రంథంబు కృష్ణదేవరాయలకాలంబులోఁ బుట్టక యాతని యల్లుని తమ్ముం డగుతిరుమలరాయుని కాలంబులోఁ

బుట్టినట్లు మన మీవఱకె కృష్ణరాయచారిత్రంబులో రామభూషణుం గూర్చి చెప్పినప్పుడు చెప్పియుంటిమి. కావున దీనిచే నీగ్రంథంబు కృష్ణరాయనిసభలోఁ జదువంబడలే దనియు నపు డున్న రాజును కృష్ణరాయఁడు గాక తిరుమలరాయుండే యనియు విస్పష్టంబయ్యె. దీనివలన నిది మృతు లగు నితరవంశీయులకుఁ గృతి యియ్యంబడె ననియును బిండంబులపై ధారవోయంబడె ననియుఁ జెప్పెడుమాటలును మిథ్యావచనంబు లయ్యె. ఇఁక నుప్పరి వచ్చి చేసినవృత్తాంతము నట్లే యనవచ్చునా యని యనవలెను. తిరుమలరాయనిసభలో మొదట నీ యుప్పరి చేసిన చమత్కారంబు జరిగియుండ నీతనిచే నీ విఘ్నంబు సంప్రాప్తమై యుండవచ్చును. రా జామహుఁడై న రామలింగని చమత్కారమది యంతయు నని యూహించి పిమ్మట గ్రంథంబు వినక యుండఁడు. కావున నీకథలోఁ గల్పనావిశేషం బును యథార్థకంబు సూక్ష్మం బనియు నిశ్చయింపవలసి వచ్చెను.

రామకృష్ణుఁడు రామభూషణకవిశయ్యాదులఁ దెల్పుట.

ఇటుల రామకృష్ణుఁడు దేవీప్రసాదంబునఁ నిచ్ఛానుసారం బుగ విహరించుచుండ నొకానొకదినంబునఁ గృష్ణదేవరాయఁడు *సింహాసనాసీనుండై యుండి పండితులం జూచి పెద్దన్న తిమ్మన రామభూషణుల కవితావిశేషంబు లెఱిఁగింపుఁ డనుడు వా రందుల కేమియు నుత్తరం బియ్యక సంశయింపుచు నూరకుండ రామకృష్ణుండు తేనిం గాంచి యిట్లనియె. “ఏలిక యాజ్ఞయేని నాకుం బోలినట్లు విన్నపంబు గావించెద. వీరిగ్రంథంబులలోని కొన్నిపద్యంబులు నాకిపుడు స్ఫురించుచున్నయవి.” అనుడు రాజు దానికి వల్లె యనియె.

* ఇతఁడు తిరుమలరాయఁ డవును కాని వేఱు గాదు.

అపుడు రామకృష్ణుఁడు మనుచరిత్రంబులోనిదగు—

ఉ. పాటున కింతు లోర్తురె కృపారహితాత్మక నీవు ద్రోయ ని
చ్చోట భవన్నఖాంకురము సోఁకఁ గనుంగొను మంచుఁ జూపి యా
ప్పాటలగంధి వేదనవశం బిడియేడ్చెఁ గలస్వనంబుతో
మీటినఁ గబ్బిగుబ్బచనుమిట్టల నశ్రులు చిందువందఁగాన్.

అనుపద్యంబు చదివి పిమ్మటఁ బారిజాతాపహరణంబులోనిదగు:—

ఉ. ఈసునఁ బుట్టి డెందమున హెచ్చినశోకదవానలంబుచే
గానిలి యేడ్చెఁ బ్రాణవిభుకట్టెదుటన్ లలితాంగి పంకజ
శ్రీసఖమైనమోముపయిఁ జేలచెఱంగిడి బాలపల్లవ
గ్రాసకషాయకంఠ కలకంఠవధూకలకాకలీధ్వనిన్.

అని చదివి పిమ్మట వసుచరిత్రంబులోనిదగు—

శా. ఆజాబిల్లి వెలుంగువెల్లికల డాయన్ లేక రాకానిశా
రాజశ్రీసఖమైనమోమునఁ బటాగ్రం బొత్తి యెల్గెత్తి యా
రాజీవానన యేడ్చెఁ గిన్నరవధూరాజత్కరాంభోజకాం
భోజీమేళవిపంచికారవసుధాపూరంబు తోరంబుగాన్.

అనుపద్యంబుం జదివి "స్వామీ! నాకుం జూడ నల్లసాని పెద్దన యటునిటు నేడ్చె ముక్కుతిమ్మన ముద్దుముద్దుగ నేడ్చె. భట్టుమూర్తియు బావురని యేడ్చె" అనుడు సభ్యులును రాజును మిగుల నగఁదొడంగిరి.

—రామకృష్ణుఁడు అల్లసానిపెద్దనకవనంబు నాక్షేపించుట.—

ఒకానొకదినంబున నల్లసానిపెద్దన ప్రస్తావవశంబున:—

"క. కవనాఁటిధనము నక్కఱ, గలనాఁటికి దాఁచ గమలగర్భునివశమా
నెలనడిమినాఁటివెన్నెల, యలవడునే గాదెఁ బోయ నమవసనిసికిన్."

అని చదువుడు నందలి యమవసనిసి యనుచోట శబ్దసౌష్ఠవంబు లేమిం జేసి రామకృష్ణుండు పెద్దన నధిక్షేపించుట కదియ తఱి యని యెంచి యతని నుద్దేశించి యిట్లనియె—

"క. ఎమి దినిసెపితివి కపితము, వుమితఃకయ దినియా సెపితివో కయితస్తై త్తె
బ్బెమరయితి సెపితివొకపితము, అమవసనిసియనుచు నివుఅలసని పెదసా."

"క. ఎమి దిని సెపితివి కపితము
కమమెఱుఁగక వెఱ్ఱిపుచ్చకయ దిని సెపితో
ఉమెతః కయ దిని సెపితో
అమవసనిసి యన్నమాట అలసని పెదనా."

అని పకపక నవ్విన నావాక్యంబులు విని సభవారందఱును నవ్విరి. పెద్దనయుఁ దప్పు సెప్పుటచే నివ్వీఁడీతండు దెప్పెఁగా యని చింతించి యూరకుండె. ఈ పెద్దనమనుచరిత్రంబున నీతండు కొన్నికొన్ని యక్షరసందిగ్ధములవలన నగు పొరపాట్లం జూచి యాక్షేపించె ననియు దానికిఁ బెద్దన నవ్వి యవి యన్నియుఁ బొరపాట్లని యొప్పికొనినట్లును జెప్పంబడును.

—రామకృష్ణునివిద్యావినోదములు.—

వైష్ణవులందఱును తాతాచార్యులవారిని మిగులఁ గొనియాడుచుఁ గృష్ణరాయనియొద్ద ముందుగ నాయనకే తాంబూలం బిమ్మని యొక శ్లోకార్థంబు సెప్పుఁడు మిగిలిన సగంబు రామలింగ మొకచిత్రముగాఁ బూర్ణంబు సేసె ననియుఁ గలదు. ఆశ్లోక మంతసరసమైనది గాకుండినను నతనిచాటుధార పద్యాదులతోఁ దానిం జేర్పవలసివచ్చె. అదెట్లన్నను:—

వైష్ణవులు.

శ్లో. అప్పయ్యదీక్షితాత్పూర్వం తాతః పూజ్యో న సంశయః,

రామలింగము.

ముఖప్రక్షాళనాత్పూర్వం పద (గుద) ప్రక్షాళనం యథా.

ఈ రామలింగమే రచించియున్న మఱికొన్ని చమత్కార పద్యంబులు:—

"క. బసవనకుఁ బుట్టినప్పుడె, పసరము గోవిందరాజు పసగం జెప్పెం
గస వేటికిఁ దినఁ డనఁగాఁ, గసవుం దిను శత్రు లాజిఁ గనిసినవేళన్"

"క. చిన్నన్న ద్విపద కెఱఁగును
బన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెఱఁగున్
మిన్నంది మెఱయు నగసిం
గన్న కవిత్వంబు పద్యగద్యశ్రేణిన్."

ఒకనాఁడు కవిశిఖామణి యొక్కఁడు రాజదర్శనార్థంబు వచ్చి తా నావఱకు నన్నయవేమరాజుపై నొకపద్యంబు వ్రాసి యుంటి ననియు దానికర్థంబు సెప్పుసామర్థ్యం బున్న కవిం గాన ననియు మీసభలో నున్నదిగ్గజము లెవ్వరైన దీని కర్థంబు సెప్పంగలరేమో యరయుం డని యిట్లు చదువ నారంభించెను.

"సీ. రాజనందనరాజరాజాత్మజులు సాటి, తలఁప నన్నయవేమ ధరణిపతికి

(ఇటులనే తక్కిన మూఁడుచరణంబులును.)

గీ. భావభవభోగసత్కళాభావములను

(ఇటులనే తక్కిన మూఁడుచరణంబులును.)

అని చదివి దీని కర్థంబు సెప్పుఁ డనుడు రా జూరక యాలోచించుచుండెను. అపుడు రామలింగము లేచి యోరాజేంద్రా! నే నీవఱ కొకపద్యంబు రచియించి యుంటిని. దానికీకవిశిఖామణి యర్థమాలోచించువఱకు నే దీనిం జెప్పఁగలను. ఈయన కొకటిరెండుదినంబులు వ్యవధియు నిచ్చెద నని యీ క్రిందిపద్యంబు చదివెను:—

"సీ. మేఁకతోఁకకు మేఁక తోఁక మేఁకకుతోఁక,
మేఁక తోఁకా మేఁక తోఁకమేఁక

(ఇటులనే తక్కినమూఁడుచరణంబులును)

గీ. మేఁకతోకతోఁక మెకమేఁక తోఁక మేఁక.

(ఇటులనే తక్కినమూఁడు పాదంబులును)

అను పద్యంబు విని దాని నాలోచించి మఱుదినంబున మనవిచేసెద నని యాకవి మరల రాకుండ మాయమై పోయినట్లు వినవచ్చుచున్నది:—

సప్తాంగరాజ్యముం గోరినపండితు నోడించుట.

ఒకానొకసమయంబున నొకగొప్పవిద్వాంసుఁడు వైష్ణవుఁడు శత్రురాజులచేఁ బఱపఁబడి కృష్ణరాయనిసభ కరుదెంచి యతని సభాసదుల నందఱ నోడించి యాతని మిగుల నలరించిన నాతం డేమిబహుమానంబుగఁ గావలయు నని యడిగెను. దాని కాపండితుఁడు సప్తాంగయుతం బగురాజ్యంబు దయసేయుమని ప్రార్థించెను. అపుడు కృష్ణరాయం డేమియు నన లేక వల్లెయని దేశం బాపండితున కిచ్చెద ననువర్తమానంబు పురంబున సాటించి, ఆపండితు నొక శుభదినంబున సింహాసనాసీనుంగాఁ జేయ నియమించె. ఇట్లుండ రామకృష్ణుం డది యంతయు మనంబునఁ జింతించి తద్భంగంబునకు వలయునుపాయంబు లాలోచించుచుండె. ఇట్లుండి యాచుట్టుపట్లనున్న యొకగ్రామంబునకుం జని యచ్చోనున్న పల్లెకూటములోని పిల్లలందఱకుఁ బప్పుబెల్లంబులు పంచి పెట్టించెద రమ్మని వారిం దోడ్కొని వారలందఱకు వైష్ణవవేషంబు లమరించి తానును జియ్యంగారిరూపంబు ధరించి యొకపల్లకి నెక్కి శృంగనాదంబులతో

నాపండితుం డుందు ప్రదేశంబున కరుదెంచి శ్రీరంగమునుండి జియ్యరు విచ్చేసిరని చెప్పిపంపెను. దానిని విని యాపండితుఁడు కడు సంతసించి యెదురుగఁ జనుదెంచి "అడియేఁ దాసః" అని యర్ఘ్యపాద్యంబు లిచ్చి లోనికిం గొంపోయి యుచితాసనంబునఁ గూర్చుండఁబెట్టి వారిరాకకుఁ గతం బడిగిన నాజియ్యరు తాము శ్రీరంగమునుండి శ్రీజగన్నాథము సేవింపఁ జనుచున్నారమనియు భాగవతు లున్నచోటికిం జని వారినిగూడ సేవించుట పరమభాగవతధర్మంబు గనుక నిచ్చటికి విచ్చేసితి మనియుం దెల్పె. దాని కాపండితుఁడు మిగుల నానందించి నేఁ జేయు కైంకర్యంబు గలదేని యానతిచ్చి దాసిం బవయుఁ డనుడు నాజియ్యరు తాము విద్వాంసులుగా నుండి సప్తాంగసంయుక్త రాజ్యంబు గెలిచి సింహాసనాధిరూఢులు గాఁబోవుచున్నారు గావున దమకుం గలదానిలో మాకు గురుశిష్యులకు గ్రాసవాసస్సులకు సరిపడు నొకటి రెండంగములు వదలి మిగిలినవి మీక్రింద నుంచుకొని రాజ్యము పాలింపఁ గోరుమనవుడు నాపండితుం డపుడు సంతోషాధిక్యంబుచే వల్లె యనియె. అపుడు జియ్యరాతనిం జూచి సప్తాంగంబు మీకు రా జిచ్చుటకు ముందు మాయవి మాకీయవలయు నని లేకున్న మీకు వాని నిచ్చుట భారంబుగ నుండు ననియుం జెప్పి యొప్పించుకొనియె. దానిపై నాతఁ డానాఁటికి ననుజ్ఞఁ దీసికొని మఱుదినంబున నాస్థానంబున కేతెంచె. అదియు నాపండితుఁడు సింహాసన మెక్కు శుభదినంబు. రాజును సర్వమంత్రులు విచారంబుతోడం జనుదెంచి యాపండితునిచుట్టుం గూర్చుండియుండిరి. సభాసదులందఱు జనుదెంచి నిర్విణ్ణులై యుండిరి. అపుడు రాజు సభాసదులం జూచి పండితునకుఁ దాఁ జేసినవాగ్దానంబు శ్రుత

పఱిచె. అపుడు రామకృష్ణుండు మాయావేషంబున నుండి తనకుం బండితుఁడు చేసినవాగ్దానంబు నుడివి యాసప్తాంగంబులు తన కిచ్చినఁ దాను దంసాలు దీసికొని కొఱంతఁ బండితున కిచ్చెద ననుడుఁ బండితుఁడును దానికి సమ్మతించె. రాజు నట్లు గావించె. అపుడు రామలింగము లేచి నల్వురిం జూచి "యీసప్తాంగములలో నాకు రావలసిన రెండంగంబులు దీసికొని మిగిలిన పంచాంగంబు లీతని కిచ్చుచున్నాఁడ జూడుం" డని నాలుగైదు సంవత్సరపు పంచాంగములున్న యొకకట్ట విప్పి "యిది ప్రభవ సంవత్సరపు పంచాంగము. ఇది యింకొకసంవత్సరపుది" అని యవి యన్నియు నిచ్చి "యీపాటి తాము దయసేయవచ్చు" నని యాయన కాజ్ఞ యొసంగి సింహాసనంబుపైకి రాజుచేయి పుచ్చుకొని చని తాను నారోహణంబు సేసి "యిది సప్తాంగములలో మొదటిదగు ప్రభుత్వాంగము కావున నేఁటినుండి మరల జను లందఱును నీతని యాజ్ఞకుఁ బ్రజ్ఞకు లోనై యుండుఁ" డనియె. దీనిం జూచి యావచ్చినపండితుఁడు లజ్జించి తా వచ్చిన త్రోవనే మరలి చనియె.

ముక్కుతిమ్మన నలయించుట.

ఒకానొకదినంబున నీరామలింగము ముక్కుతిమ్మన గృహంబునకుం జని బంగారుతొట్లె నూఁగు నాతనిం గాంచి నిజహాస్యస్వభావంబు దోఁపఁగాఁ "దాతా! యూఁతునా" యనుడు నాతండు వల్లె యనెను. దానిని విని రామకృష్ణుఁడు తుప్పున నాతనిపై నుమిసె. అపుడు తిమ్మన కనలి తనకాలి పాదుక నాతనిపై విసరె. అదియు వజ్రపాతానుకారియై పడి రామకృష్ణునివదనంబున నొకరదనం బూడ నడిచె. రామకృష్ణుండు లజ్జితుఁడై గృహంబునకుం జని దైవమా యేమి సేయుదు నని

కొంతవడి చింతించి తుద నొక్కుదుప్పికొమ్ముఁ జెక్కి పంటినం
దున నిమిడ్చి యొరు లేర్పఱింపకుండ నొనరించె. మఱు
నాఁడు సభకుం జని యొప్పటియట్ల యుండె. దానిం జూచి ము
న్నీతనిచే భంగంబు నొందినయొకకవిశిఖామణి పగదీర్చుకొనుట
కిదియ తఱి యని రాజుం గాంచి యిట్లనియె.

"ఉ. అరవి పీరథప్రచరణాహతి దుల్లినబోసినోటికిన్
నేఁడు రామలింగకవి నేరిచెఁబో మనముక్కుతిమ్మన
క్రూరపదాహతిం దెగినకొక్కిరిపంటికి దుప్పికొమ్ము ప
ల్గా రచియించినాఁడు రవి గాననిచోఁ గవి గాంచు నెయ్యెడన్."

అనుడు రాజాతనిం గాంచి కారణం బేమనిన నాతఁడు గడచిన వృత్తాంత మంతయుఁ దెల్పెను. దాని విని రాజును దక్కఁగల విద్వాంసులును నవ్వఁ దొడఁగిరి. ఇదియ సభ నీతని కగు నవమానము.

వేశ్యకు స్వర్గయోగం బుపదేశించుట.

కృష్ణరాయ లుంచిన యొకవెలయాలు "తనప్రభుని యెడల విశేషమోహంబు గలదాన ననియును, పరపురుషుని నెన్నండును నెఱుంగ" ననియుఁ, "గన్నెత్తి యొరులం జూడ" ననియును, "రాజునెడల రాజభార్యకుఁగూడఁ దనయంత ప్రేమ యుండునా" అనియు రాజుతోఁ బ్రశంసించుచుండెను. అట్టి మాటల కాతఁడు మిగుల విశ్వాసముగలవాఁడై తనవెలయాలిని పండితులకడ శ్లాఘించుచుండెను. అట్టి వృత్తాంతంబు రామకృష్ణుండును విని యుండెం గావున వెలయాలివిశ్వాస మెంతవఱ కుండునో దానిని రాజునకుం జూపి రాజునకుం గలనమ్మకము తొలఁగింపఁదలంచి "వెలయాలివిశ్వాసము వెలనుబట్టియేయుం

డును గాని దాని నంతగా శ్లాఘింపవలసినపనిలే" దని పల్కెను. రా జామాటకు సమ్మతింపక "సర్వత్ర యొక్కటేమార్గమని యూహింపఁదగదు. వెలయాండ్రలోమాత్రము పతివ్రత లుండఁ గూడదా" అని యుత్తరం బిచ్చెను. అట్టిమాటకు రామకృష్ణుం డేమియు ననక చిత్తమని యూరకుండె. ఇట్లని కొన్ని దినములు పోనిచ్చి రామకృష్ణుఁడు తనకు గ్రామాంతరము పోవలసినయవసర మున్న దనియును, ఆఱుమాసములు తనకు సెల విప్పింపుఁ డనియు విన్నవించెను. దానికి రాజు సమ్మతింప నింటికిఁ బోయి యొకటిరెండు నెలలవఱకు నితరులకుఁ గాన్పింపకుండ నింట నుండి, యనంతర మొక బైరాగివేషము ధరియించుకొని రాజుంచినవేశ్యయింటికి నెదురుగఁ దనపీఠంబు పెట్టెను. అతఁ డొకసాధుఁ డని గ్రామములోనిపామరులు కొందఱాతనిచుట్టును మూఁగుటపై వేశ్యమాత చూచి యతని నాశ్రయించిన విశేష పుణ్య ముండు నని యెంచి యతని సన్నిధికిం బోయి "స్వామీ! తమరు చెట్టుక్రిందఁ గూర్చుండ నేల? నాయింటి వీథియరుఁగు విశాలముగ నున్నది. ఈ కూర్చుండుట యక్కడనే చేసితిరేని యెండవానలవలన శ్రమ తప్పును. నాగృహమును బావన మగును. కాఁబట్టి నన్నుఁ గటాక్షించి యరుఁగుపై దయసేయుఁ"డని ప్రార్థించెను. అట్టిప్రార్థన వినియును విననట్లూరకుండి రామకృష్ణుఁడు రాత్రివేళ జనులందఱును నిండ్లకుఁ బోయినతఱి నావేశ్యయరుఁగుపైకి వచ్చి ప్రవేశించెను. మఱునాఁ డతఁడు తనయరుఁగుపైకి వచ్చి యుండుటఁ జూచి "గాలి విశేషముగ వీచుచున్నది; గావున స్వాములు లోపలిసావిడిలోనికి వచ్చి కూర్చుండిన నెచ్చగ నుండును. తాను సర్వకాలములలోఁ బరిచర్య

చేయుట కనువై యుండును. కావున నట్లుగా ననుగ్రహింపుఁ" డని మఱియొకసారి ప్రార్థించెను. దానికి నుత్తర మేమియుం జెప్పక యారాత్రి తొల్లింటి యట్లనే యంతఃప్రవేశము చేసెను; కాని యారెండు దినంబులు బైరాగి మాటలాడుట మాని మౌనవ్రతస్థునివలెనే చేతిసంజ్ఞలచే కాలము గడపుచు వచ్చెను. మూఁడవనాఁ డెవ్వరును తనచుట్టు లేని సమయమున నాలుగ్గైదువరహాలం దీసి వేశ్యమాతచేతి కిచ్చి తనకుఁ గావలసినయొక సేరు పాలును, పంచదారయును, కర్పూరము మొదలగు పూజాద్రవ్యంబులును తెచ్చి యిమ్మని పల్కెను. అట్లుగానైనను తనతో మాటాడుట గొప్పభాగ్య మని సంతోషించి వేశ్యమాత కావలసినవస్తువులం దెప్పించి యిచ్చెను. రామకృష్ణుండు మరల రెండవనాఁడు మఱినాల్గువరాలనిచ్చి తొల్లింటి దినమువలెనే పాలును, పంచదార మొదలగువస్తువులం దెమ్మని చెప్పెను. "పాలునకును పంచదారకును నిత్యమును నాలుగేసి వరహాల నిచ్చుబైరాగి యొక గొప్పమహానుభావుఁడు గాకయుండునా?" అని యా వేశ్యమాత "యతనికడ నెద్దియో స్వర్ణయోగ ముండక తప్పదు. దాని నొకదానిని పరిగ్రహించిన నిఁక నెన్నటికిని ధనలోపముండ" దని నిశ్చయించుకొని తనకూఁతుం బిల్చి "మన మెటులనైన నతనియుల్లము రంజిల్లం జేసి యా దివ్యక్రియ సంపాదింపవలయు"నని చెప్పి దానిని సమ్మతింపం జేసి నాఁటినుండి స్వాములవారిపరిచర్యకు దానినే యప్పగించెను. ఆవారనారియును దననేర్పు బైరాగికిం దోఁపించు కోర్కెతో ననేకచమత్కారంబులు చేయుచు నాబైరాగికిఁ బరిచర్య సేయ నారంభించినది. బైరాగియును మొదటఁ దాను స్త్రీలతోఁ బ్రసంగము నైనం జేయం నని తెల్పియుఁ గ్రమక్రమంబుగ

పై సుందరాంగితోఁ దల యెత్తకయే మాటలాడుచు, నది దరిఁ జేర వచ్చినపుడు వలదు వల దని తత్తరముతో నివారించుచు, నది దరిని వచ్చి కూర్చున్న వ్రతము వ్రత మని కేకవేయుచు నిటుల యథార్థముగ విరాగివలెనే యభినయించుచుండెను. ఇట్లుండ మఱికొన్ని దినంబులు జరిగెను. క్రమముగ నొకనాఁటి కంటె నొకనాఁటికి వేశ్యకుఁ జనవు చిక్కెను కావున నది యతని కృష్ణాజినముమీఁదనే కూర్చుండుటయును, అతనికి ఫలాహారమును స్వయముగ నోటి కందిచ్చుటయును, అతఁ డటునిటుఁ బోయినపు డతని జపమాలయు, గోముఖియుఁ దానే ధరియించి యాతని యాసనంబుననే నిద్రఁబోవుచున్నట్లుగాఁ బడియుంటయు జరుగుచుండెను. ఎన్ని యున్న నాతఁ డింద్రియనిగ్రహము గలవాఁడుగాఁ గాన్పించుటం జేసి తుద కతనికి స్వర్ణయోగమనోరథముం దెల్పి యత్తని మనోరథంబు పడయుఁ డని ప్రార్థించెను. అపుడు యోగి సుముఖుండు గాఁగ నతనివిభూత్యుద్ధూళనావృతవికృతాకారముం జూచి కన్నులు మూసికొని రెండవప్రక్కకుం దిరిగి పండియుండె. అపుడు కపటయోగి యగురామకృష్ణుం డాభోగినీపతివ్రతకు స్వస్వరూపప్రకటనముం జేయుట కదియ తఱి యని నిశ్చయించి యిట్లనియె:—

"మ. వరబింబాధరమున్ పయోరుహములున్ వక్రాలకంబుల్ మనో
హరలోలాక్షులు చూప కవ్వలిమొగం బైనంత నేమాయె? నీ
గురుభాస్వజ్జఘనంబు క్రొమ్ముడియు మాకుం జాలవే? గంగ క
ద్దరి మే మిద్దరి కీడునుం గలదె యుద్యద్రాజబింబాననా?"

అని యిట్లు చదివినపద్యంబు విని యాజవరా లతఁడు రామకృష్ణుఁడుగా నిశ్చయించి మోసమాయెఁ గదా యని యెంచి కుప్పించి యొక్కదాఁటున • నింటిలోఁ బడి తల్లిం బిల్చి

రామకృష్ణుఁడు భంగపఱిచెనని తెల్పెను. ఇంతలో రామకృష్ణుఁడును గృష్ణాజినదండకమండలువు లచ్చటనే వదిలి వడివడి నిలు సేరి సూర్యోదయంబుననే రాజాస్థానంబునకుం బోయి

“గంగ కుద్దరి మే లిద్దరి కీడునుం గలదె యుద్యద్రాజబింబాననా.”

అనుసమస్య పూర్తిచేయింపుఁ డని రాజుతో విన్నవించెను. దానికి నాస్థానములోని విద్వాంసు లందఱును రామకృష్ణునిసమస్య లతఁడే పూర్తిచేయవలెను గాని మాచేతఁగా దనిరి. అపుడు రామకృష్ణుఁడే దానిం బూర్తిచేయునట్లుగా నిశ్చయించి రా జాతనినే పూర్తిచేయు మనఁగాఁ బద్యముయొక్క పూర్వభాగ మందలి పాదత్రయమును జదివెను. ఆ పద్యముయొక్క రమణీయత కందఱును సంతసించి “యిది యేగ్రంథములోనిది? యేసందర్భములోనిది?” అని యడిగిరి. అపుడు రామలింగ మాపద్యము “స్వర్ణయోగచింతామణిలోని వ్యాఘ్రాజిన శయ్యాసందర్భములో యోగిభోగినీసంవాదపద్య” మని పల్కెను. దానికి రా జెంతయు నాశ్చర్యంబునంది “పై కథ యింకను విస్పష్టపఱుపుఁ” డని యడిగెను. అపుడు రామకృష్ణుఁ డొకదేశములో నొకరాజు గలఁ డనియును. అతని కొక వెలయా లుండెననియు, అది తన పాతివ్రత్యముంగూర్చి రాజును నమ్మింపఁగా నొకయోగి దానిపాతివ్రత్యమును కనిపెట్టుటకు స్వర్ణయోగోపదేశమిషంబున దానియింటికిం బోయి పీఠము పెట్టఁగాఁ దద్యోగసంపాదనార్థమై యాభోగినియు యోగినిఁగాఁ దలంచి, వ్యాఘ్రాజినశయ్యం బవ్వళించి యుండియు నాయోగి వికృతాకారంబునకు నోడి యవ్వలిమొగమై పరుండుడు నపుడాయోగి తనభోగినిం జూచి తెల్పినపద్య మని చెప్పెను. దానినంతయు విని రాజును నదియంతయుఁ దనసానివృత్తాంతమే

యని యూహించికొని “సెబాసు! యోగిని మెచ్చవచ్చును” అని పల్కెను. “యోగియు నంతమాత్రమునే కోరియుండెను. చిత్తము” అని రామకృష్ణుఁ డుత్తరమిచ్చి కూర్చుండెను.

పాతివ్రత్యప్రదర్శని తిరస్కారము.

ఒకానొకసమయంబున నొకకవి స్త్రీలకుఁ బాతివ్రత్యవిశేషములం దెల్పు “పాతివ్రత్యప్రదర్శిని” అను నొక గ్రంథమును రచియించి తెచ్చి రాయలసభలో సమర్పించెను. ఇట్లు సమర్పించుటయె కాక తా ననేకగ్రంథములు శోధించి వానిలోనిసారము నంతయు సంగ్రహించి నిర్దుష్టముగాఁ జేసి తా నాగ్రంథము రచియించితి ననియు నది తేటతెన్గుమాటలలో నుండు ననియు నాత్మస్తుతిగాఁ గొన్నిమాటలు ప్రస్తావించెను. అట్టిప్రస్తావనకు రామకృష్ణుఁడు కొంచెము కోపించి లేచి నిలువంబడి “యోయీ! నీ మనస్సునకు నిశ్చయముగ దోషరహితముగాఁ గానుపించుపద్యము నొకదానిం జదువు” మని యడిగెను. దానికి లెస్సయని యాకవి యీక్రిందిపద్యము చదువ నారంభించెను. ఎట్లన్నను:—

“స్త్రీ పతికి మాఱాడక పలుమఱు నేడ్వక,
యలియక మిగుల గయ్యాళి గాక.”

అనుడు రామకృష్ణుం “డిఁకఁ జాలుఁ జాలును. పైచరణములు చదువ నక్కరలేదు. గ్రంథ మంతయు నీలాగుననేయుండును.” అనుడు రాయలు “అట్లైన నీయభిప్రాయానుసారముగ నాచరణమున కేమియర్థము చెప్పెదవో చెప్పు” మనుడు రామకృష్ణుం డిట్లనియె. “అర్థమున కేమి? అందఱకును స్పష్టమైన యర్థమే. ఇది విన్నంతమాత్రమున నిఁక నే యాఁడుదియును

మగనికి నాజ్ఞావర్తిని గాకుండుటయే కాక నంటఁగూడఁ జేసి పెట్టుమని యాజ్ఞాపించును. ఇఁక మాబోంట్లకు నాబాధకూడఁ దటస్థింపకమానదు. అయినను పద్యము వినినయంతనే నాకుం దోఁచినయర్థము విశదీకరించెదను, చిత్తగింపుఁ" డని యిట్లనియె.

"ఆఁడుదానికిఁ జెప్పవలసినబుద్ధులలో మొదటిది భర్త పిలిచినయపుడు మాటాడకుండుట. రెండవది పలుమాఱు నేడ్వఁ గూడ దనుట. (అనఁగా నింటిలోఁ బనిపాటులు చక్కఁగాఁ జేసి కొనినపిమ్మట నాల్గుసారులో యయిదుసారులో నిండా[illegible]ముగా నిత్యమును నేడువవలసిన దనుట.) మూఁడవది యెట్టియవసరమైన పని యున్నను శరీర మలియక యుండునంతవఱకే పని చేయు వలెను గాని ప్రాణావసరము వచ్చినను శరీరము నలియఁబెట్ట కుండుట. ఇఁక నాల్గవనీతి యెట్లనఁగా—మిగుల గయ్యాళి గాక యుండుట. అనఁగాఁ గొంతవఱకైనను గయ్యాళి గాని చో నాఁడుది కాఁపురము జేయఁజాలదు గనుక నామట్టుకు గయ్యాళిగా నుండవలయు ననియు నంత కధికముగా గయ్యాళి కాఁగూడ దనియు దీనియర్థము." అను రామకృష్ణునిపల్కు లకు సభ్యులు రాజును విశేషధ్వనితో నవ్వం దొడంగిరి. గ్రంథకర్త డగ్గుత్తిక దోఁప ముందఱిచరణముం జదువలేకయుఁ జదివిన నిఁక నది యెట్లుగా నుపన్యసింపఁబడునో యనుభీతిచేత నోరు మెదపక యూరకుండెను. రాయఁడును గ్రంథకర్తయొక్క యట్టినిశ్చేష్టితవ్యాపారములఁ జూచి సదయుండై "రామకృష్ణుని పూర్వపక్షము లిట్లే యుండును గావున సందియంబు వలదు. గ్రంథము మాకందఱకు నాదరణపాత్రము కాకపోదు" అని పల్కి తద్గ్రంథకర్తకుఁ దగు బహుమానంబు లొనర్చి సాగం బనిచెను.

పంచతంత్రీ పద్యకావ్యవిషయము.

కృష్ణరాయని బావమఱఁది యగు "బైసరాజువెంగళ రాజు" అనునతఁ డొక గొప్పయాంధ్రకవి. ఇతఁడు పంచతంత్రిని బద్యకావ్యముగా నొనరించినవారిలో నొకఁడు. తనగ్రంథము సంపూర్తియయినతోడనే వెంగళరాజు దానిని రాయల సభలోనిపండితులకు వినిపింపఁగోరి రాయనికిం దెల్పిన మంచిది యని పల్కెను. ఇట్లనుజ్ఞాతుండై పైకవి తనశపథములుగా గ్రంథపఠనమునకు ముందుగఁ గొన్నిమాటలం దెల్పెను. అందు మొదటిది తనకవిత్వమం దెవ్వరైనం దప్పు పట్టినచోఁ దన నాలుకం గోసికొనుట. రెండవది తప్పులేకుండఁ దనగ్రంథములోఁ దప్పున్నట్లుగా నేరైనఁ జెప్పిరేని యట్లక్రమముగాఁ జెప్పినవారినాలుకం గోయుట. అనునిట్టిధూర్తనృపబంధుశపథంబులు విని కోపించి రామకృష్ణుండు లేచి—

"ఈరాచకవిత్వబాధ పడరాదు గదా యెటువంటివారికిన్."

అని చెప్పి సభ వెడలి వచ్చెను. అతనివెంబడినే తక్కిన పండితులును లేచి నిలువంబడిరి. అట్టిపండితులయుద్దేశముల నారసి రాయఁ డాగ్రంథమును మఱియొకతఱి వినుపింపవచ్చు నని గ్రంథకర్తకుం దెల్పి యానాఁటికి సభ చాలించెను.

వాకిలికావలితిమ్మన్నపైని జెప్పిన పద్యశేషము.

ఒకానొకదినంబున రాయలు తనవాకిలికావలిగా నున్న తిమ్మన్న యనునొకదండనాయకునియెడల నతని శౌర్యవిశేషము నకుఁగా సంతసించి యతని కొక విలువ గలపటుపచ్చడమును (సేలును) బహుమాన మిచ్చె. అట్టిబహుమానము నాతఁ డంది తనయింటికి వచ్చి వీథియరుఁగుపయిఁ గూర్చుండెను. అంతట

నావీథినే, అల్లసాని పెద్దన్న, ముక్కుతిమ్మన్న, భట్టుమూర్తి, రామకృష్ణుఁడును బోవుచుండి రాయనికడ బహుమానము నంది వచ్చియున్న తిమ్మన్నదండనాయకునిఁ జూచి తమ సంతోషముంగూడ నాతనికిం దెలుపుకోరికతో నతనికడఁ గొంతసేపు కూర్చుండి యతనిని మాటలతో నలరించిరి. అపుడు వారిలోఁ బెద్దన యొకపద్యముఁ జెప్పెడుతలంపున:—

క. వాకిటి కావలితిమ్మా!

అనుడు - ముక్కుతిమ్మన్న లేచి

ప్రాకటముగ సుకవివరులపాలిటిసొమ్మా!

అనుడు - భట్టుమూర్తి లేచి

నీ కీపద్దెము కొమ్మా!

అనెను. అంత రామకృష్ణుఁడు లేచి:

"నా కీపచ్చడమె చాలు నయముగ నిమ్మా."

అని పూర్తిచేసెను. తిమ్మనదండనాయకుఁ డాపద్యమున కెంతయు నలరి యందలితుదిభాగములో భావప్రకటన చేసిన రామకృష్ణునకుఁ దాను బహుమానముగ నంది వచ్చిన పచ్చడ మిచ్చి తక్కినవారికి మఱికొన్నిబహుమానముల నిచ్చిపంపెను.

ఇట్లింకను రామకృష్ణుని విశేషములం దెల్పుగాథలు పెక్కులు చెప్పంబడును. ప్రస్తుతము నాకు లభ్యమైనవానిలో రసికులు మెచ్చఁదగినట్టియు, పండితులకు శ్రవణయోగ్యము లగునట్టియు, నీరసములు కానట్టియుఁ గొన్నిగాథల వివరించితిని. తెనాలిరామకృష్ణునికథ లను నామముతో నొప్పునవి పామరజనమనోరంజకములు మాత్రమే కాన వాని నిందుఁ జేర్పక రామకృష్ణుఁడు కేవలము పండితుఁడుగా నుండి పండితులతోఁ జేసిన సంవాదవిశేషములనే చేర్చి వక్కాణించుట యయినది.

రామకృష్ణుని చాటుధారాపద్యములు.

ఈ రామకృష్ణుఁడు పదగుంభనకవిత్వంబునకు మిగులఁ బ్రసిద్ధుఁడు కావున నీతఁడు పాండురంగవిభునిపదగుంభన మని తొంటిపద్యంబున వాక్రుచ్చెను. దానికిఁ దార్కాణంబుగ నీక్రిందఁ గొన్నిపద్యంబుల వివరింతము.

గీ. అతివకచనాభిజఘనదేహాననము త, మీనదరసాలతారాజపానిరాక
రణ మనంతమనాది నేత్రగళభుజన,ఖోష్ఠకుచవచోదంతములుభయగతిని.

ఈచిన్నిపద్యంబున నొకస్త్రీయవయవంబులవర్ణన మంతయు నిమిడ్చె.

మఱికొన్నిపద్యంబుల వివరింతము.

"సీ. భుజగలోకాధీశభోగితల్పశయాన!, హరిరూపధరమహాపురుష! యనుచు
నతులాజ్జమకుటవర్ణితపాదరాజీవ!, రామార్చనీయశ్రీరంగ! యనుచు
మారీచమదభంగమహితవాయవ్యాస్త్ర!, శరదనిద్రితనేత్రజలజ యనుచు
సముద్రవర్షావసరయోగనిద్రాణ!, కరిరాజవరదశ్రీకాంత! యనుచుఁ

గీ. దలఁకు నులుకు వలంకు బెగ్గిలుచుఁ బలుకు
సఖులవయన స్వన శిరోజ చరణకలనఁ
బవన కందర్ప ఘన హంస జవనతురగ
భట నట ప్రియ సముదాయపటిమ దోఁప.

క. విధుకృతకదనము వదనము, మధుకరనికరముల గేరు మగువచికురముల్
విధుమధుకరలీలాజయ, మధురోక్తులు పిక్కలౌర మధురాధరకున్.

సీ. ద్విరదంబు నడతోడ సరి రాక ముఖభంగ
దశ నొంది నవ్వుతోఁ దనరఁ జూచె
గగనంబు నడుముతోఁ బగఁ జెంది మధ్యమాం
తము నొంది వేణితో సమతఁ బూనె

సారసం బంఘ్రితో సరి రాక సావర్ణ్య
గతి మాని మోవితోఁ గదియఁ జూచెఁ
గనకారి కటితోడ నెన మాని వారివే
షముఁ బూని తేనితో సరిగఁ జూచెఁ

గీ. దిరిగి సతికంఠకుచబాహుసరసనాసి
కలకు భయ మంది మొఱపెట్టి గతులు మాని
యొరగి ధరఁ గూలి వత్తులై యొకట రెంట
మూఁట నాల్గంటితో సరి మొనయవయ్యె.

గీ. అధరముఖవర్ణశూన్యంబు లతివకుచము
లాన నాకారరహిత మబ్జాక్షి మేను
అజజఘనమండలము లంచయానకురులు
చరమఖాదిశకరములు చానతోడలు.

చ. సతికుచవాక్సమత్వ మరిజాతసుధ ల్గొనఁ బూని వాదులై
హాతు లయి వారిజాతవసుధాకృతు లూనియు దృష్టితంబని
ర్జితరుచి గాంచియుం దుది నరిత్వముఁ జెందినచంద్రినేవధి
స్థితివి ముఖాంగము ల్గెలిచె నీ! తగ దిన్నిట నొంటి నోడినన్.

గీ. పల్లవం బూని సకియమే నెల్లఁ జేసి
పద్మగర్భుండు లా దీసి వాగుడిచ్చి
బూ విసర్జించి యప్పు డపూర్వపుఁబోఁడి
డెంద మొనరించె సందేహ మొంద నేల?"

ఇంకను ననేకపద్యంబు లున్నయవి. ఇవి యన్నియుఁ బాండురంగవిజయంబులోని వని యందురు. పాండురంగవిజయమునకుఁ గథానాయకుఁ దనపేరిటివానినే నిర్మింపం దలంచి తననామాంతర మైనపాండురంగఁ డనుపే రిడెనఁట! చాటుధార నితఁ డనేకపద్యంబులు సెప్పియుండెను:—

దశావతారపద్యములు.

విష్ణుని దశావతారంబులఁ బద్యదశకంబున వర్ణించె. దానిం జూచిన నీతనిసంస్కృతసాహితీపటిమయు, సమాసకల్పనలోనిప్రజ్ఞయుఁ గాన్పించును; కావున వాని నీక్రింద వివరింతము:—

శా. సాధీయోముఖపూరితోద్యమితతాసత్యోర్ధ్వగోదన్వద
ర్ణోధారాంతరటత్తిమింగిలగిలప్రోద్ధాననిధ్యానల
బ్ధాధీశప్రభుతాన్వభాగహరణశ్లాయాయినాథానుజ
ప్రాధాన్యాతివిలోలవాగ్దరిగబట్బ్రహ్మాన్ స్తుమ స్త్వామనున్. 1

శా. ద్యూత్తుంభద్గిరికల్పితావతరణద్యోవాహినీసంగమో
పాత్తేందూదయనిష్పిత్యాంశజలధిప్రారబ్ధపుత్రోత్సవో
దాత్తక్ష్వాత్తగజాశ్వవన్యశనకన్యాగోమణీదానసం
పత్తిప్రీణితదేవధుల్యధిపతిబ్రహ్మాణ్ స్తుమ స్త్వామనున్. 2

శా. ఆద్యాలోకనభక్తిసంభ్రమద నేహఃపూరుషత్యక్తస
త్పాద్యాంభస్తులసీభ్రమప్రదఖుర ప్రక్షాళనామూత్రజా
గ్రద్యోగాంబుధిదంష్ట్రికాగ్రరిపుహృత్కీలామిషప్రాయశుం
భద్యాదోనిధిసత్తక్ష్మస్థలికిటి బ్రహ్మాణ్ స్తుమ స్త్వామనున్. 3

శా. డింభద్రోహివధోత్కటోత్కరిమణుష్టిక్లిష్టతారోమకూ
పాంభోజప్రభవాండభాండదళనోద్యద్ధ్వానధిక్కృత్సభా
స్తంభాంతస్ఫుటనస్ఫురత్పెళపెళధ్వన్యస్తని శ్చేష్టని
ర్దంభోద్యోగదిశావశావనృహరి బ్రహ్మాన్ స్తుమ స్త్వామనున్. 4

శా. స్వత్తలస్వచ్ఛతరారుణత్వరచితస్వశ్రీప్రపరేడ్బ్రింతివా
క్ప్రీతికూలత్వదశానుకారిగళ గాద్గద్యత్షమాంభోజభూ
మతివాఃసన్నఖరప్రసారితపదాణ్ణీరుడ్జగంగాసవా
ప్రతిమాళీశకపర్దమండలవటుబ్రహ్మాణ్ స్తుమ స్త్వామనున్. 5

శా. ఆజిప్రోద్ధిమదుర్జయార్జునగళోదగ్రాసృగాస్వాదన
వ్యాజాపోశనభాక్తదస్వపహృతిప్రాణాహుతిప్రస్ఫుర
ద్రాజాళీదివసావసానవిధుసప్రారయేందుశ్రీలాయుతా
భ్రాజిష్ణుకుఠారధారిభృగురాడ్బ్రహ్మన్ స్తుమ స్త్వామనున్. 6

శా. చాపచ్ఛాత్రనిషంగభంగకుపితక్ష్మాభృద్ధనుఃపంచవ
క్త్రీపంచాళికదృగ్జ్ఞ యోక్త్రహుతభుగ్గ్రీవాద్వయీపంచక
వ్యాపారభ్రమకారిపంక్తిగళగళ్యాఖండనాఖండదో
ర్నైపుణ్యప్రదరాఘురాఘవపరబ్రహ్మన్ స్తుమ స్త్వామనున్. 7

మ. కరిపూరుద్ధరణోద్ధలాంగలవిభగ్నక్ష్మాభరాదక్షుది
క్కూరిపాదప్రహారస్ఫుటత్స్ఫటిపభోగవ్యాపృతగ్రీవనూ
కరపీఠీకృతపృష్ఠతాహితమహాగాధాధికూర్మాధిరా
ట్పరిక్షత్ప్రళయాంబుగాహనహాలి బ్రహ్మన్ స్తుమ స్త్వామనున్. 8

మ. అతిదోఃపీడనకర్కరీఫలితకంఠాభత్త్వదుర్ధర్వధూ
ర్తతృణావర్తదృఢాంగపాతహతగోత్రాభర్తృణోత్పాదిత
క్రతుభుగ్గ్రాడ్గ్రహణాగ్రహోన్ముఖశతారధ్వస్తమైనాకని
ష్పతనిభ్రాంతిగనందగోపకసుతబ్రహ్మన్ స్తుమ స్త్వామనున్. 9

మ. స్వమహాబాహుకృపాణకృత్తగళతుచ్ఛమ్లేచ్ఛవీరస్ఫుటో
త్కీరమణాపాదితపద్మినీరమణమధ్యచ్ఛిద్రఖళ్యామికా
గమనానాసమమోహపరాగముదితక్ష్మాసారగంగానదీ
భ్రమకృత్కీర్తిక కల్కిమూర్తిక పరబ్రహ్మన్ స్తుమ స్త్వామనున్. 10

ఈ పద్యంబులలో నేకసమాసము లుండుటయు అనునను తెనుఁగుపద ముండుటయుఁ జిత్రము.

రామకృష్ణునిచాటువు లని వాడుక గలపద్యములు.

చ. దర భుజగేణ సింహములు తద్గళ శేణ్యవలోకనద్వయో
దరముల గోడి; వారిధిపదంబులఁ, బుట్టలఁ, బూరులం, గుహాం

తరములఁ; బూన, నిక్క, తిన, డాఁగ, స్రవింప, నిటూర్పు లూర్చ, స
త్వరముగ నేఁగ, నీడ గని తత్తర మందఁగఁ; జేసి తౌ చెలీ! 1

శా. శైవాలంబును సైకతంబు లెదురై చంద్రప్రవాళాంబుజ
గ్రావాకాశ భుజంగ ధూపములు దూరం బైన నేతత్పరీ
క్షావిద్యావిభవం బౌనర్పఁగ దళాబ్జజ్యోత్స్నలో నర్ధచం
ద్రావిర్భావముఁ జూపినం గలిసెఁ దా నాత్మేశు భావజ్ఞయై. 2

చ. సరసిజనేత్ర! నీవిభునిచక్కని పేరు వచింపు మన్న న
ప్పరమపతివ్రతామణియు భావమునన్ ఘన మైనసిగ్గునన్
గరియును రక్కసుండు హరుకార్ముకమున్ శర మద్దమున్ శుకం
బరుదగువానిలో నిడిమక్కరమున్ గణుతింపఁ జేరనెన్. * 3

సీ. శరదంబు వేశికి శాంతభావము నందె
దరహాస మడరి వెంట నె యమర్చె
మతి కంత మెదిరింపఁ దిరిగి సమం బయ్యెఁ
బిరుదాదినుంచి హైఁ దరలఁ ద్రిప్పె
మనుపల్కు కలిగించి మెనమాన్చె నంతట
జంఘలు మూఖభంగసరణి మించె
పెందొడ సిరితక్కు పొందక సవరించె
కరములు వెనుకముం దరుగఁ జేసె

గీ. తనురుచిస్ఫూర్తి సానుబంధత యొనర్చె
గతివిసర మెంచె నంతరంగములు గలఁగ
నవరసప్రాప్తి నొనగూర్చు నాఁడునాటి
కలరుచస్థగత్తు లీలొమ్మ కలరుఁ జూమ్మ.

సీ. ఘనకేశి యని నీవు చెనకరాకు సమీర
భుజగరోమాళి యీ పువ్వుఁబోఁడి

---

* రఘునాయకులు.

మీనాక్షి యని మేర మీరకు కోకంబ
చంద్రికాహాస యీచంద్రవదన
బింబోష్ఠి యని నీవు బెదరింపకు శుకంబ
సాంకవామోద యీసన్నుతాంగి
కంజాస్య యని నీవు కలహింపకు మృగాంక
స్వర్భానువేణి యీజలజపాణి
గీ. శ్వాస వక్షోజ వచనాస్య బాంధవముల
బంధువులు గాక మీకుఁ జెప్పంగవలసె
నిట్లు వినకున్నఁ బరువులు నిడుట యెగిరి
పడుట పదరుట కందుట ఫలము సుమ్మి. 5

క. తారకములఁ గోరకముల, వారకముల కెల్ల నెల్ల వారకము లిడుక్
శ్రీరమణీహారమణీ, భారమణీయత్వదీయపదనఖరంబుల్ 6

గీ. తామర బిడారు కొమ్మనెమ్మోమునకును
సార చంద్రచంద్రస్ఫూర్తి సాటి యగునె
నాతితెలమిన్న చెక్కులివా తెరకును
సారచంద్రచంద్రస్ఫూర్తి సాటి యగునె.? 7

సీ. చక్రస్తని యటంచు జగడింపకు శశాంక!
గురుతమోవేణి యీకుందరదన
మధురాధర యటంచు మట్టుమీఱకు తేఁటి!
చంపకనాస యీజలజవదన
బిసబాహ యని మాఱు మసలకు రాయంచ!
జలధరచికుర యీ కలువకంటి
పల్లవకర యని త్రుళ్ళకు కోయిల!
శ్రీరామమూర్తి యీకీరవాణి
గీ. వదన కుంతల యాన సుస్వరసఖిత్వ
మెనసి యుంతినకతన మీ కిత వొనర్చు

ననుచు నళి చంద్ర పరభృత హంసములకు
భయము నయమును దెలియఁగఁ బలికె మఱియు. 8

చ. వదలక మ్రోయుణాంధ్రకవితామపద్ధతిహేమనూపురం
బుదితమరాళకంఠనినదోద్ధతి నేమని పల్కెఁ? బల్కెఁగా
ముదిసిన కాలమందునను ముందటియట్లుగ భాగ్యరేఖ నీ
నుదుటను లేదు లేదనుచు నొచ్చిన మెచ్చిన భూవరుం డిలన్. 9

మ. సతతోత్సర్జనవార్ధునీసముదితస్వర్ణాద్రిరాట్కర్ణికా
భృతలేందిందిరడింభగుంభితయశోభ్రాజచ్ఛితాంభోరుహా
తతవిస్ఫూర్తికరోరుదోఃప్రథిమసత్ప్రాగ్రాజాగ్రన్నిజా
ద్భుత తేజోనవహేళి సంవరణభూభృన్మౌళి యొప్పెన్ భువిన్. 10

మ. బలవద్దర్పకశస్త్రికానిహతి సైప న్లేక యవ్వేళ న
య్యలినీలాలక యంబరాంతపరిణీతాత్తి యభిన్నాననో
త్పలినీబాంధవ యాచు నేడ్చెఁ గడు భూపాలైకరాగంబునన్
గలకంఠీ కలకంఠ కంఠనినదైక్యస్ఫూర్తి శోభిల్లఁగన్ 11

గీ. ఓయి కురురాజ! నీకొడు కుత్తగోల
కొండఁవలె నుండు విను మాల ముండ దీఁకను
భండనంబునఁ గెల్పింతుఁ బాండుసుతుల
– నురమునను బూలదండ రేకొత్తకుండ. 12

క. జలచరము మిడుతమ్రింగెను, జలచరమును మిడుత మ్రింగె జగతీస్థలిలో
వలరాజు రాజు మ్రింగెను, వలరాజును రాజు మ్రింగవచ్చినఁ బడియెన్.

ఉ. అక్షరపక్షపాతమున నర్థము నూళ్ళ నొసంగ నుబ్బుచున్
భిక్షుజటాధరాదికులు భిన్ననిజవ్రతులౌదు రైన దు
ర్భిక్షరుజాళిశుచ్యుతులు పెక్కుగుభక్తియు చాలు దాననా
తక్షుభితత్వమే యఘము దార్పఁడు కోక దొలంగు మాయెడన్. 14

చ. అలఘునచంద్రబింబ నిభమై తగుకాంత మొగంబు దానిలోఁ
గలిగినయర్థభేదములఁ గైకొని చెప్పఁగ నొప్పుఁ గొప్పు చె
క్కులు రదనాంశుకంబు నివి గుబ్బలకున్ సరిరాకపోయెఁ జే
తులు సరి యయ్యె దానిగతి దోఁచెను బొంకపుటూరు దానికిన్. 15

ఉ. ఆనలినాక్షి వేనలికి నంబుధరంబు సమంబు గామిచే
దా నిరువ్రయ్యలై చనినఁ దద్దశఁ జూచి దయార్ద్రులై బుధుల్
దానిపదాంతరంబునను దారు వసించినవారు గావునన్
బూని తదంశమున్ సమతఁ బోల్చిరి తత్సతిదృక్కుచంబులన్. 16

పైపద్యములలో నన్నియుఁగాని కొన్నిగాని రామకృష్ణునివని నిస్సంశయముగఁ జెప్పజాలము. కావనియు నిర్ధారణఁ జేయ వలనుపడదు.

సమాప్తము.

చెన్నపురి : వావిళ్ల ప్రెస్సున ముద్రితము.—1921

ఆంధ్రగ్రంథములు.

			ప్రతి 1-కి రూ.	అ.
యజుర్వేదకథాసంగ్రహము		....	0	8
శ్రీనాథచరిత్రమున తునుక		....	0	2
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, శ్రీశతఘంటము. వేంకటరంగశాస్త్రిగారిది 3 సంపుటములు, గిల్టుబైండు		...	7	0
సంగ్రహరామాయణము, సులభశైలి		...	0	12
సంస్కృతనాటకకథలు, శ్రీసీతారామశాస్త్రికృతము			1	4
దశకుమారచరిత్రము, సంజీవరాయశాస్త్రికృతము			1	4
శివాజీచరిత్ర		...	0	8
శ్రీరామానుజాచార్యచరిత్ర		...	0	2
శ్రీశంకరాచార్యచరిత్ర, ప్రతిమతో		...	0	3
రామకృష్ణపరమహంసచరిత్ర	,,	....	0	2
బాలగంగాధరతిలకుగారిచరిత్ర	,,	....	0	4
దాదాభాయి నౌరోజీచరిత్ర	,,	...	0	2
ఆనిబిసెంటుచరిత్ర	,,	...	0	4
వివేకానందస్వామి జీవితము	,,	...	0	2
వివేకానందవిజయము	,,	...	1	12
శ్రీకృష్ణదేవరాయచరిత్ర	,,	....	0	3
స్వామిరామతీర్థజీవితము	,,	...	0	2
శ్రీ వేమనయోగిజీవితము		...	0	2
శ్రీలాల్లా లాజ్ పతిరాయిజీవితము		...	0	2
శ్రీకరమచంద్ గాంధిజీవితము		....	0	2

			ప్రతి 1-కి రూ.	అ.
సీతారామము, తల్లాప్రగడ. సూర్యనారాయణరావుగారిది			1	4
మనోహరి, నవల, టి. యస్. రామశాస్త్రి, బి. ఏ గారిది			0	12
అస్తమయము	నవల	....	1	8
టిప్పుసుల్తాన్,	,,	...	1	4
దిలారామ	,,	....	1	4
సాంఘికదౌర్జన్యము	,,	....	0	14
దుర్గేశనందని	,,	....	0	8
రోషినారా	,,	...	0	12
వీరబాల	,,	...	0	8
లాలాబాయి	,,	...	0	8
ఆంధ్రరాష్ట్రము	,,	....	0	14
ఉన్మాదిని	,,	...	0	4
రాధారాణి	,,	....	0	4
లీల	,,	...	0	4
భేతాళునికథలు, చక్కనికూర్పు		....	0	6
విక్రమార్కునికథలు		....	0	8
భోజునికథలు		....	0	8
వైద్యులకథలు		...	0	4
పరమానందశిష్యులకథలు		....	0	3
తెనాలిరామలింగనికథలు, జీవితము		...	0	4
నీతిచంద్రిక, చిన్నయసూరిగారిది, చిన్నసైజు		....	0	8
రామదాసుచరిత్ర, చక్కనికూర్పు, మంచికాగితములు, ఇందు శ్రీరామదాసుగారి ప్రతిమకూడకలదు		...	0	12

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

END OF
TITLE